౩౮౮. పంతువరాళి—చాపు

పల్లవి

సారమేగాని అన్యమార్గ వి-చార మేమిటికే ఓమనసా ॥ సా ॥

అనుపల్లవి

వారు వీరు తెలియ లేక బల్కే-వార్తలు విన నేలే రామ నామము ॥

చరణములు

మారకోటి లావణ్యుడైన రఘు-వీరుని నామ సుధారసమునను-
సారెకు పానము జేసి జగద్వి-హారుడై వెలసే నారాయణ-
నారాయణ యనుచును వారము-శరదంబుధ నిభుడౌ శ్రీ-
నారద ముని వల్మీక జాతునికి-కూరిమి నుపదేశించ లేదా ॥ సా ॥
పరమ పావనుని శరణాగత జన-పరిపాలన బిరుదాంకుని సీతా-
వరుని నామ సుధారస పానము-నిరతమునను జేసి హరి హరి-
హరి యనుచు సంతతంబును-సరియు లేని కీర్తిగాంచి దేహము-
పరవశంబు జెంది శుక బ్రహ్మ-పరిక్షిత్తు కొసగ లేదా వాదా ॥ సా ॥
సామ గాన లోలుడౌ రజితగిరి-ధాముడైన త్యాగరాజ శివుడతి-
నేమముతో నామామృత పానము-యేమరకను జేసి రామ రామ-
రామ యనుచు సతతము-శ్రీమదాది గౌరికి శృంగారికి-
ఆమహిమల నా రహస్యముల నతి-ప్రేమను యుపదేశించ లేదా ॥

౩౮౯. పంతువరాళి—చాపు

పల్లవి

ఎన్నాళ్లుయూరకే యుందువో జూతా-
మెవరడిగేవారు లేరా శ్రీరామ ॥ ఎ ॥

అనుపల్లవి

కొన్నాళ్లు సాకేత పుర మేల లేదా-
కోరికె మునులకు కొనసాగ లేదా ॥ ఎ ॥

చరణము

సతి మాటలు విని సద్భక్త కోటుల-
సంరక్షించగ లేదా-మతిమంతుల బ్రోచే-
మతము మాద్యన లేదా-సతతము శ్రీత్యాగరాజ-నుత నమ్మగ లేదా ॥

౩౯౦. భవప్రియ—దేశాది

పల్లవి

శ్రీకాంత నీయెడ బలాతిబల-చెలగంగ లేదా వాదా ॥ శ్రీ ॥

అనుపల్లవి

పాకారినుత నీ వారి బలా-బలమున తెలియంగ లేదా ॥ శ్రీ ॥

చరణము

కాక దైత్యా నేక శరముల నేయ-కంజశాస్త్రమై జరగ లేదా-
శ్రీకరా ద్విజులై దారెరుంగ లేని-చింత నీకు తోచదేమి త్యాగరాజనుత॥.

౩౯౧. పంతువరాళి—రూపక

పల్లవి

నిన్నే నెర నమ్మినానురా-ఓ రామరామ ॥ ని ॥

అనుపల్లవి

అన్ని కల్లలనుచు ఆడి పాడి వేడి-
పన్నగశయన నా చిన్న తనము నాడె ॥ ని ॥

చరణములు

వేద శాస్త్ర పురాణ విద్యలచే భేద-
వాదములు దీరక భ్రమసే వారల జూచి ॥ ని ॥
భోగములకొరకు భువిలో రాజసమ్మున-
యాగాదులొనరించి యలయువారలజూచి ॥ ని ॥
ఈజన్మమున నిన్ను రాజి జేసుకోలేక-
రాజిల్లరని త్యాగరాజ రాజ రాఘవ ॥ ని ॥

౩౯౨. తీవ్రవాహిని—దేశాది

పల్లవి

సరి జేసి వేడుక జూచేది-సాకేత రామ న్యాయమా ॥ స ॥

అనుపల్లవి

ధరలోన నిజదాసులను కిం-దర్పకాదుల నిజదాసులను ॥ స ॥

చరణము

కొక్క శాస్త్ర విదులు నర సన్నుతిచే-గొప్ప బహు మతుల నందేరయ్యా-
చక్కగాను భక్తి శాస్త్ర సంవిదుల-చాల కనినవ్వేరు త్యాగరాజనుత ॥

౩౯౩. పంతువరాళి—రూపక

పల్లవి

అప్ప రామభక్తి యెంతో-గొప్పరా మా ॥ య ॥

అనుపల్లవి

త్రిప్పటలను దీర్చి కంటి-రెప్పవలెను గాచునా మా ॥ య ॥

చరణములు

లక్ష్మి దేవి వలచునా లక్ష్మణుండు గొలుచునా-
సూక్ష్మ బుద్ధి గల భరతుడు-చూచి చూచి సొలసునా మా ॥ య ॥
శబరి యెంగిలిచ్చునా-చంద్రధరుడు మెచ్చునా-
అబల స్వయం ప్రభకు దైవ-మచల పదవి నిచ్చునా మా ॥ య ॥
కపి వారిధి దాటునా-కలికి రోట గట్టునా-
అపరాధి త్యాగరాజు-కానందము హెచ్చునా మా ॥ య ॥

౩౯౪. షడ్విధమార్గిణి—రూపక

పల్లవి

జ్ఞాన మొసగ రాదా గరుడ గమన వాదా ॥ జ్ఞా ॥

అనుపల్లవి

నీ నామముచే నామది నిర్మలమైనది ॥ జ్ఞా ॥

చరణము

పరమాత్ముడు జీవాత్ముడు-పదునాలుగు లోకములు-
నర కిన్నర కింపురుషులు-నారదాది మునులు-
పరి పూర్ణ నిష్కళంక నిరవధి సుఖ దాయక-
వర త్యాగ రాజార్చిత వారము తాననే ॥ జ్ఞా ॥

౩౯౫. దివ్యమణి—ఆది

పల్లవి

లీలగాను జూచే గుణ శీలుల నా-పాల కల్గజేసి పాలింపవయ్య ॥

అనుపల్లవి

పాలుమాలిన పామరుల నొల్ల-పరమాత్మ యీ లోకంబున నీ ॥

చరణము

నర కిన్నర కింపురుషా సుర ని-ర్జర రాజ శివాది రమాపతుల-
తను భూదారానేకాండములను శ్రీ-త్యాగరాజనుత శ్రీరామ నీ ॥ లీ ॥

౩౯౬. జీవంతిని—దేశాది

పల్లవి

నీ చిత్తము నా భాగ్యమయ్యా-నిరుపాధికా నీవాడనయ్యా ॥ నీ ॥

అనుపల్లవి

యోచించి కార్యము లేదనుచు-మ్రొక్క పారి శరణనుకొంటినయ్యా॥

చరణము

పర దైవముల జూచినంత నే-భావమును నీపై బరగనిరా-
ధరలోన నా పరివారలలో-దయ జూడవయ్యా త్యాగరాజనుత ॥ నీ ॥

౩౯౭. మాందారి—దేశాది

పల్లవి

పరలోక భయము లేక భవపాశ బద్ధు లయ్యేరు ॥ ప ॥

అనుపల్లవి

కరి రాజి శృంగార రామ శివ-కాదులెల్ల మనకే కలిగెనని ॥ ప ॥

చరణము

కొన్న కాంతలను కోణ బిడ్డలను-వన్నె చీరలను వాన గుడిసెలను-
తిన్నగా కని వైవలోక మని-తన్నుకోళ్ళలో త్యాగరాజనుత ॥ ప ॥

౩౯౮. రామమనోహరి— ఆది

పల్లవి

సీతా మనోహర-శృంగార శేఖర ॥ సీ ॥

అనుపల్లవి

వాతాశ నారివర వాహన-వారిజాసనాది సన్నుతపద ॥ సీ ॥

చరణములు

తొలి జన్మములను జేసిన పూజా-ఫలమో లేక నీదు కటాక్ష-
బలమో నివాడను నేనని లోకులు-బల్కగా ధన్యుడ నైతిని ॥ సీ ॥
దీన లోక సంరక్షక దైవా- ధీనము గాని నీ రూపము నాడు-
మానసాబ్జమున నాటి యుండగ నే నెంతటి భాగ్యశాలినో ॥ సీ ॥
దిట్ట తనమునను భక్తి స్థిరమా-నట్టుగా శ్రీరామ యెన్నటికి-
గట్టిగాను త్యాగరాజుని చై-బట్టి రక్షించి యేలుకోవయ్యా ॥ సీ ॥

౩౯౯. దీపక—దేశాది

పల్లవి

కళల నేర్చినా మును జేసినది-గాక నేమి యరవై నాలుగు ॥ క ॥

అనుపల్లవి

కలిమి లేములకు కారణంబు నీవే-కరుణ జూడ వేగడుపుకోసమయ్యో ॥

చరణము

కోటి నూవ్రులకొండ తీసి సింగరి ముని-కూర్మి భుజించెనా నైరితమ్ముడు-
సారమైన రంగుని యిల్లు జేర్చిన-సరస త్యాగరాజ వినుత బ్రోవవే॥

౪౦౦. రామప్రియ—దేశాది

పల్లవి

సందేహమును దీర్పవయ్యా-సాకేత నిలయ రామయ్యా ॥ సం ॥

అనుపల్లవి

నందార్చితపదయుగములు మేలో-
నాగరీక మగు పాదుకాయుగంబు మేలో ॥ సం ॥

చరణము

వర మానులెల్ల చరణంబులను-స్మరియింపగ నీ వర మొసంగగా-
భరతార్చనచే పాదుకలు-ధరణి నోసగి త్యాగరాజ భాగ్యమా ॥ సం ॥

౪౦౧. పూర్వకల్యాణి—రూపక

పల్లవి

పరిపూర్ణ కామా-భావమున మరచి నామా ॥ ప ॥

అనుపల్లవి

పరమ కారుణికోత్తమ-భవ జీవనజ భవార్చిత ॥ ప ॥

చరణము

సాకేతాధిప నీ ముఖ-సరసీరుహమును జూపి-
సాకేమది లేదేటి-సవరణ రామ-
ఈకలినను సరించిన హీనజాతిమర్త్యుల-
చీకాకుబడగతరమే-శ్రీకర త్యాగరాజవినుత । ప ॥

౪౦౨. పూర్వకల్యాణి—దేశాది

పల్లవి

పరలోక సాధనమే మనసా ॥ ప ॥

అనుపల్లవి

స్మరలోభ మోహాది పాపులను-స్మరియించక శ్రీరామ భజన ॥ ప ॥

చరణము

జననాది రోగ భయాదులచే-జగమందు కల్గు దురాసలచే-
తనయాది బాంధవుల భ్రమచే-తగలనీదు త్యాగరాజ నుతుని భజన ॥

౪౦౩. హంసనాద—దేశాది

పల్లవి

బంటు రీతి కొలువియ్యవయ్య రామ ॥ బం ॥

అనుపల్లవి

తుంట వింటివాని మొదలైన మదా-
దుల గొట్టి నేలగూల జేయు నిజ ॥ బం ॥

చరణము

రోమాంచ మనే ఘన కంచుకము-రామభక్తు డనే ముద్రబిళ్లయు-
రామ నామమనే వరఖడ్గ మివి-రాజిల్లు నయ త్యాగరాజుని చే ॥ బం ॥

౪౦౪. నీతిమతి—దేశాది

పల్లవి

వాచామగోచరమే మనసా-వర్ణింప తరమే రామ మహిమ॥ వా ॥

అనుపల్లవి

రేచారి మారీచుని బడగ గొట్టి-రెండో వాని శిఖ కొసగనే ॥

చరణము

మానవతి మదెరింగి చా-మర మాట కాస్త్రము నేయ కని-
మానంబుకై మెడ దాచగా-మాధవుండు కని కరగి వేగమే-
దీనార్తిభంజనుడై ప్రాణ-దానం బొసగ మును చనిన-
బాణంబు నటు చెదర చేయ లేదా-గానలోల త్యాగరాజనుత మహిమ ॥

౨౦౫. రంజని—రూపక

పల్లవి

దుర్మార్గ చరాధములను-దొర నీవన జాలరా ॥ దు ॥

అనుపల్లవి

ధర్మాత్మక ధన ధాన్య-దైవము నీవై యుండగ ॥ దు ॥

చరణము

పలుకు బోటిని సభలోన-పతిత మానవుల కొసగె-
ఖలు లచ్చట పొగడని శ్రీ-కర త్యాగరాజ వంద్య ॥ దు ॥

౨౦౬. కాంతామణి—దేశాది

పల్లవి

పాలింతువో పాలింపవో-బాగైన నొక్క పల్కు పల్కి చను ॥

అనుపల్లవి

ఏలాగు నిన్నాదుకొన్న-నేరమెంచక బోకు నాదుపైని చాల నీవు ॥

చరణము

పరమార్థమగు నిజమార్గమున-వరద దేశికుండాన తియ్యగా-
పరిపూర్ణమౌ భక్తి మార్గమాయని-భావించిన త్యాగరాజుని ॥ పా ॥

౨౦౭. కాంతామణి—దేశాది

పల్లవి

ఏదారి సంచరింతురా యిక బల్కురా ॥ ఏ ॥

అనుపల్లవి

శ్రీమదాదిమధ్యాంతరహిత-సీతాసమేత గుణాకర నే ॥ నే ॥

చరణము

అన్ని తానను మార్గములను చనితే-నన్ను విడను భారమనియాడేవు-
తన్ను బ్రోవు దాసవరదా యంటే-ద్వైతు డనేవు త్యాగరాజనుత ॥

౨౦౮. లతాంగి—దేశాది

పల్లవి

కంట జూడుమీ ఒక పారి కి ॥ కం ॥

అనుపల్లవి

బంటుడై వెలయు బాగుగాని తప్పు-
తంట లెల్ల మానుకొన్న నన్ను కి ॥ కం ॥

చరణము

అలనాడు సౌమిత్రి పాద సేవ-చెలరేగి సేయు వేళ సీతతో-
బల్కి చూచినంత పులకాంకితుడై-బరగిన యటు త్యాగరాజుని కీ ॥

౨౦౯. సరస్వతి—రూపక

పల్లవి

అనురాగము లేని-మనసున సుజ్ఞానము రా ॥ ద ॥

అనుపల్లవి

ఘనులైన అంతర-జ్ఞానుల కెరుకే గాని ॥ అ ॥

చరణము

వగ వగగా భుజియించు-వారికి తృప్తి యౌరీతి-
సగుణ ధ్యానము పైని-సౌఖ్యము త్యాగరాజనుత ॥ అ ॥

౨౧౦. భూషావళి—దేశాది

పల్లవి

తనమీద నే జెప్పుకోవలె గా-కను నిన్నాడ పనిలేదురా ॥ త ॥

అనుపల్లవి

చనవున కొంత బలికేవు యీ-సున కొంత బలికేవను నేరమెల్ల ॥

చరణము

ఒక వేళ నిను ప్రేమమీర మది-నెంచి మంచి పూల పూజింపుచు-
ఒకవేళ కోపగించి నిను దూరు-చుంటిగాని రామ త్యాగరాజనుత॥త॥

౨౧౧. సారంగ—ఆది

పల్లవి

ఏమి దోవ బల్కుమా యికను నే-నెందుబోదు శ్రీరామ ॥ ఏ ॥

అనుపల్లవి

రామదాసువలె నైతే సీతా-భామ మందలించునా నీతో తన ॥ కే॥

చరణము

దట్టి గట్టి కరమున శరచాపము-బట్టి మూల బలముల రావణు తల-
గొట్టి నిల్వ నావేళ త్రిమూర్తులు-కోరి నుతింపగా-
నట్టి వారి కెదురు బల్కి రాజుకు-పట్టి యనగ నీకు నాదుపై దయ-
బుట్ట కారణంబేమి దెలిసె వర-భోగిశయన త్యాగరాజనుత తన ॥ కే ॥

౪౧౨. సారంగ—ఆది

పల్లవి

కరుణ జూడవయ్య మాయయ్య-కావేటి రంగయ్య ॥ క ॥

అనుపల్లవి

పరమ పురుష విను మా-పాలకేలే నీ ధనమా-
వరద నలుగురిలో-వర మొసగి కరమిడి ॥ క ॥

చరణము

చారదేశికసులచే చెలంగువేళ నా-చారులతోను మరిసద్భక్తులతోయా-
శ్వారులతో నీవు వరనైవేద్యముల-
నారగించువేళల హరి త్యాగరాజునికరమిడి ॥ క ॥

౪౧౩. సారంగ—దేశాది

పల్లవి

ఎంతభాగ్యము మాల కబ్బితివి-యెవ్వరీడు ముజ్జగములలో తన ॥ ఎం ॥

అనుపల్లవి

చెంత జేరి సౌజన్యుడై బలకి-చింత బాగ తొలగించి బ్రోచితివి॥ఎం॥

చరణము

మున్ను మీ సమీపమున వెలయు స-న్మునులనెల్ల నణిమాది లీలలచే-
తిన్నగాను పాలన జేసినట్టు-నన్ను గాచితివి త్యాగరాజనుత ॥ ఎం ॥

౪౧౪. సారంగ—ఝంప

పల్లవి

నీవాడ నే గాన-నిఖిలలోక నిదాన-నిమిష మోర్వ గలనా ॥ నీ ॥

అనుపల్లవి

దేవాదిదేవ భూదేవ వరపక్ష రా-జీవాక్ష సాధుజనజీవన సనాతన ॥నీ॥

చరణము

సత్యంబు నిత్యంబు-సమరమున శౌర్యంబు-
నత్యంత రూపము-నమిత బలము-
నిత్యోత్సవంబు గల-నీకు నిజదాసుడని-
తథ్యంబు బల్కు-శ్రీ-త్యాగరాజార్చిత ॥ నీ ॥

౪౧౫. కల్యాణి—ఆది

పల్లవి

కారు వేల్పులు నీకు సరికారు ॥ కా ॥

అనుపల్లవి

కారుకు జిలకర సంబా-కాంతార మైనట్లు గాని ॥ కా ॥

చరణములు

దివటికి దీపము రీతి-కావేటికి కాలవల రీతి ॥ కా ॥

తమ్మ నైదికి తారకముల రీతి-కమ్మవిల్తునికి కాంతి నరుల రీతి గాని॥ కా॥

సాగరానికి సరస్సు రీతి-త్యాగరాజ వినుత నీకు సరి ॥ కా ॥

౪౧౬. కల్యాణి—చాపు

పల్లవి

నిధి చాల సుఖమో రాముని స-

న్నిధి సేవ సుఖమో-నిజముగ బల్కు మనసా ॥ ని ॥

అనుపల్లవి

దధి నవనీత క్షీరములు రుచో-దాశరథి-

ధ్యాన భజన సుధారసము రుచో ॥ ని ॥

చరణము

దమశమమను గంగాస్నానముసుఖమో క

ర్దమదుర్విషయకూప స్నానముసుఖమో-

మమత బంధన యుత నరస్తుతి సుఖమో-

సుమతి త్యాగరాజనుతుని కీర్తనసుఖమో ॥ ని ॥

౪౧౭. కల్యాణి—ఆది

పల్లవి

ఏతావునరా నిలకడ నీకు-యెంచి జూడ నగబడవు ॥ ఏ ॥

అనుపల్లవి

సీత గౌరీ వాగీశ్వరీ యను-శ్రీరూపములందా గోవిందు ॥ డే ॥

చరణము

భూకమలార్కానిలనభ మందా-లోక కోటులందా-

శ్రీకరుడగు త్యాగరాజకరార్చిత-శివమాధవ బ్రహ్మాదులయందా ॥ ఏ ॥

రం౮. కల్యాణి—రూపక

పల్లవి

భజన సేయవే మనసా-పరమ భక్తితో ॥ భ ॥

అనుపల్లవి

అజరుద్రాదులకు భూసు-రాదుల కనువైన రామ ॥ భ ॥

చరణము

నాద ప్రణవ సప్త స్వర-వేద వర్ణ శాస్త్ర పురా-
ణాది చతుష్షష్టి కళల-భేదము కలిగి-
మోదకర శరీర మెత్తి-ముక్తి మార్గమును తెలియు
వాద తర్కమేల శ్రీమ-దాది త్యాగరాజ నుతుని ॥ భ ॥

రం౯. కల్యాణి—ఆది

పల్లవి

ఎంతక్కో నీమనసు కరుగదు-యేమి నేరమో తెలియ ॥ ఎం ॥

అనుపల్లవి

ఎందు జూచినా గాని దశరథ-నందనుగా భావించిన నాపై ॥ ఎం ॥

చరణములు

సుముఖులైన యీలోకులు నన్ను-సూయలచే జూచేరు-
విముఖులై యొంతటివాడని బహు-విధముల దూరేరు-
సముఖమునకు యోగ్యుడు గాదని మరి జూడగ నెంచేరు-
గమకము నను రక్షించేవారలు-గాదని నిన్నే కోరిన నాపై ॥ ఎం ॥
ధన తనయ కళత్రాదుల జూచి-తమదని భ్రమసేరు-
వెనక ముందు తెలియని యా-ధనికుల వెంబడి తిరిగేరు-
ఇనకుల జలనిధి సోమ రామ న-న్నిటుల సేయక నీ వెయ్యారు-
మనవు లకుగు నాపైని కరుణతో-మన్నించి కాపాడను రామ ॥ ఎం ॥
నాగరహిత శ్రీరామ ఇంత ప-రాకు చేయక శర-
ణాగతవత్సల నమ్మితి తా-రక నామ పరాత్పర-
త్యాగరాజ హృదయ సదనుడని న-త్యంతము వేడితిరా నీ-
వే గతియనుచు రేయి పగలు వె-ఱ్ఱివేల మొరలు బెట్టిన నాపై॥

౪౨౦. కల్యాణి—ఆది

పల్లవి

రామ నీవాదుకొందువో కొనవో తెలియా-నోము ఫల మెటులదో॥

అనుపల్లవి

మా మనసున నీయందు ప్రేమ మీరగాను నుండి-
నామనుచు చాల తిరిగేముగాని నిజమనుచు ॥ రా ॥

చరణములు

భవసాగరమున కలుగు బాధలంటక యుండుట-
కవివేక మానవుల చెలిమి అబ్బకుండుటకు-
అవనియందు కలుగు వేదాగమ మర్మము దెలిసి-
నవనీరదనిభ దేహ నమ్మినది చాలుననుచు ॥ రా ॥
పద్దు తప్పకను యుండే భక్తులకు నిత్య సుఖము-
కద్దనుచు బలికిన పెద్దల నమ్మి-
ముద్దుగారు నీరూపమును మోదముతో ధ్యానించుచు యే-
పొద్దు పొగడినామొగాని పూర్ణ శశివదన శ్రీ ॥ రా ॥
నీ జపమే దిక్కుగాని నీరజలోచన మాకు-
వాజి కరి ధనములువారము గాదురా-
జాజి సుమధర నా భూజామనోహర శ్రీత్యాగ-
రాజనుత బహు రవితేజ నా తప్పు లెంచక ॥ రా ॥

౪౨౧. హమీర్కల్యాణి—దేశాది

పల్లవి

నీ దాసానుదాసుడ-నని పేరై యేమి ఫలము ॥ నీ ॥

అనుపల్లవి

పేదసాదలందు సిగ్గు-ప్రేమ లేక బోయె ॥ నీ ॥

చరణములు

సరివారిలో నన్ను చౌక జేసితివిగాని-
కరుణింప లేక నీదు కర్మ మనేవు గాని ॥ సీ ॥
గోసము లేదాయె రుచిర వాక్కు-పోయె-
దాసుల బ్రోచితివట త్యాగరాజు యిలలో ॥ నీ ॥

౪౨౨. కల్యాణి—ఝంప

పల్లవి

అమ్మ రావమ్మ తులశమ్మ నను పాలింప-
వమ్మ సతతము పదములే నమ్మినా నమ్మ ॥ అ ॥

అనుపల్లవి

నెమ్మతిని నీ విహ పరమ్ము లొసగుదు వనుచు-
కమ్మవిల్తుని తండ్రి కలనైన బాయఁడట ॥ అ ॥

చరణము

నీ మృదు తనువును గని నీ పరిమళమును గని-
నీ మహాత్మ్యమును గని నీరజాక్షి-
తామరసదళనేత్రి త్యాగరాజునిమిత్రి-
ప్రేమతో శిరమునను బెట్టుకొన్నాడట ॥ వ ॥

౪౨3. హమీరుకల్యాణి—ఆది

పల్లవి

మానము లేదా తనవాడని-అభిమానము లేదా ॥ మా ॥

అనుపల్లవి

గానము రా నీవలె నిర్మోహిని-గానరుచి తెలియు కుశలవజనక ॥

చరణము

మీ సముఖాన రవితనయుడు నిను-బల్కగ రోసముతో సిం-
హాసనాధిపతి జేసిన నీకు-దాసుడైన త్యాగరాజ కరార్చిత ॥ మా ॥

౪౨౪. కలకంఠి—ఆది

పల్లవి

శ్రీజనక తనయే-శ్రితకమలాలయే ॥ శ్రీ ॥

అనుపల్లవి

రాజానవమణి భూషణి శ్రీ-రఘురామసఖి సతతం మామవ ॥ శ్రీ ॥

చరణము

శతవదనాద్య శరజలధరానిలె-నతమానవ మానస సత్సదనే-
శతముఖ కిరీట భాసన్మణిగణ నీరా-జిత చరణే త్యాగరాజార్చితే ॥

౪౨౫. కల్యాణి—ఆది

ప ల్ల వి

ఏవిధములనైనాగాని న-న్నేలుకో మనసు రాదా రామ ॥ ఏ ॥

అ ను ప ల్ల వి

భావించి జూచుపట్ల నీవే-బ్రోవవలెనుగాని వేరెవ్వరు ॥ ఏ ॥

చ ర ణ ము లు

పావనరూప పరాత్పర నీ-పాద సేవను కోరిన యీ-
భూసురులను నీవలె కరుణానిధివై-బ్రోచిన దేవతు లెవ్వరురా రామ ॥
దీనదయాపరమూర్తివి నీవని-నే నెరనమ్మితిరా అదిగాక ను-
దానవ గర్వవిదారక నేను స దా నిను వేడితిరా రామ ॥ ఏ ॥
సాక్షాత్కారమున నీవే నీదు క-టాక్షములే కెవ్వరు బ్రతికిరి జగ-
త్సాక్షివైన జీవనజ దళాయ తాక్ష త్యాగరాజ పక్ష యిప్పుడే ॥ ఏ ॥

౪౨౬. యమునాకల్యాణి—ఆది

ప ల్ల వి

హరిదాసులు వెడలే ముచ్చట గని-ఆనందమాయె దయాళో॥ హ ॥

అ ను ప ల్ల వి

హరి గోవింద నరహరి రామకృష్ణా యని-
వరుసగా నామముల్ కరుణతో జేయుచు ॥ హ ॥

చ ర ణ ము లు

చక్కని హరిచే జిక్కితిమని మతి-సొక్కుచు నామమే దిక్కని పొగడుచు॥
గానముతో రామ ధ్యానముతో మంచి-
జ్ఞానముతో మేను ధ్యాన మొసంగుచు ॥ హ ॥
రాజరాజు నీపై జాజులు చల్లుచు-రాజిల్ల శ్రీత్యాగరాజునితో గూడి ॥

౪౨౭. తోడి—చాపు

ప ల్ల వి

ప్రొద్దుపొయ్యని శ్రీరాముని-పూని భజింపవే మనసా ॥ ప్రొ ॥

అ ను ప ల్ల వి

నిద్దురచేత కొన్నాళ్లు విషయ-
బుద్ధులచేత కొన్నాళ్లు ఓమనసా ॥ ప్రొ ॥

చరణములు

ప్రొద్దునలేచి త్రితాపములను నరుల-పొగడి కొన్నాళ్లు-
ఎద్దురీతి కన్నతావుల భుజియించి-యేమి తెలియక కొన్నాళ్లు-
ముద్దుగతోచే భవసాగరమున-మునిగి తేలుచు కొన్నాళ్లు-
పద్దుమాలిన పామరజనులతో వైర-
పలుకులాడుచు కొన్నాళ్లు ఓ మనసా ॥ ప్రొ ॥
మదమున ధత తనయాకారమును జూచి-మదముచేత కొన్నాళ్లు-అందు-
చెదరినయంత శోకార్ణవగతుడై జాలి -జెందుటయు కొన్నాళ్లు-
ఎదటిపచ్చజూచి తాళలేక తా-నిలను తిరుగుట కొన్నాళ్లు-
ముదిమది దప్పిన వృద్ధతనముచే ముందువెనక తెలియకనే కొన్నాళ్లు॥
యాగాది కర్మములను జేయవలెనని యలసటచేత కొన్నాళ్లు-అందు-
రాగలోభములతో నపరాధముల జేసి-రాజసమునను కొన్నాళ్లు-
బాగుగ నామకీర్తనములు జేయుటే-భాగ్యమనుక కొన్నాళ్లు-
త్యాగరాజనుతుడైన శ్రీరాముని తత్వము-తెలియకనే కొన్నాళ్లు ॥

౨౨౮. శహాన—ఆది

పల్లవి

దేహి తవ పదభక్తిం వై-దేహి పతితపావని మే సదా ॥ దే ॥

అనుపల్లవి

ఐహి కాముష్మిక ఫలదే-కమలాస నాద్యజ వర జనని ॥ దే ॥

చరణములు

కలశవారాశి జనితే కనకభూషణ లసితే-
కలశజగీత ముదితే కాకుత్స్థరాజ సహితే ॥ దే ॥
అఖిలాండ రూపిణి అళికులనిభ వేణి-
మఘ సంరక్షణరాణి మమ భాగ్యకారిణి ॥ దే ॥
శరణాగతపాలనే శతముఖమదదమనే-
తరుణారుణాబ్జనయనే త్యాగరాజహృత్సదనే ॥ దే ॥

మొదటిభాగము—విష్ణుకీర్తనలు

సమాప్తము.

శ్రీగురుభ్యోనమః

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలు

రెండవ భాగము—శివకీర్తనలు

గణపతిస్తోత్రము

౧. సౌరాష్ట్ర రాగము—ఆది తాళము

పల్లవి

శ్రీగణపతిని సేవింపరే-శ్రితమానవులారా ॥ శ్రీ ॥

అనుపల్లవి

వాగాధిపాది సుపూజల చేకొని-బాగ నటింపుచును వెడలిన ॥ శ్రీ ॥

చరణము

పనస నారికేళాది జంబూ-ఫలము లారగించి-
ఘనతరంబుగను మహిపై పదములు-ఘల్లుఘల్లననుంచి-
అనయము హరిచరణయుగములను హృద-యాంబుజముననుంచి-
వినయముసను త్యాగరాజవినుతుడు-
వివిధగతుల ధిత్తళాంగుతకధోమని వెడలిన ॥ శ్రీ ॥

౨. తోడి—ఆది

పల్లవి

నీవంటి దైవమును షడానన-నేనెందు గానరా ॥ నీ ॥

అనుపల్లవి

భావించి చూడ తరముగాని-బ్రహ్మపురినిలయ గిరిరాజాతనయ ॥

చ ర ణ ము లు

సరి బాలురతో కైలాస గిరిని-శుభాకృతితో నాడగను-
వెరపు లేక ప్రణవార్థము తానను-విధిని కోపగించి-
సరగున నవవీరులం దొక కిం-కరుని గని ముమ్మారు సెలవిచ్చి।
సురలు మునుల పురారులు విని మెచ్చను-వరుసగాను సృష్టి శక్తి నొసగిన ॥
హరి హరారులకు దిక్పాలుల కల శశి సూర్యులకు-
మరి విద్యాధరులకు బ్రహ్మాండ-మున వెలసే వీరాదులకు-
తరముగాక నిన్ను జతగూడక-శరణనగా మున్ను సైరింపక।
పరమ ద్రోహమైన శూర-పద్మాసురుని కీర్తి గాను గర్వము శిచిన॥ నీ ॥
మారకోటులందు కల్గిన శృంగార-మెల్ల యిందుముఖ నీ కొన-
గోరును బోలునే అటువంటి శుభా-కారము సంతతము-
సారెకు మదిని నిలువని కు-మార దయాపర నీరజలోచన।
తారకాధిప కలాధరుడగు శ్రీత్యాగరాజ సన్ను తా శ్రితహిత ॥ నీ ॥

3. తోడి—ఆది

ప ల్ల వి

కరుణ జూడవమ్మ కమలవైరి-కళాధరుని కొమ్మ ॥ క ॥

అ ను ప ల్ల వి

ధరను సరియు కోరకని పంచనద న-గర నాయకి ధర్మసంవర్ధని॥ క ॥

చ ర ణ ము లు

అనేక జగదాధారివి నీ-వనె మదిని నెరనమ్మితిగానె-
మనెవాడనో దాస నీ మది నెం-చనే వద్దనుచు యాతని వేడు-
దునే నాదుపై విన చాడి చా-లునే నీదు దయకు నే పాత్రుడా-
దునే కువలయనయనె సువసనజ-ఘనె విదునిభవదనె సంతతము ॥ క ॥
మదాన తెలియక జేసిన కర్మ-విదారి నీవని నమ్మితినే నీ-
పదారవింద యుగళ భక్తిమ్మ-ని దానమడిగితి నీ శోచదేమి-
ఉదారి నీ దయను దాచరాదు ద-రి దాపు లేకను సదా మొరలిడ వి-
నదా చెవులు ఎవరుదా బ్రోతురిక-సదాశివ హితె ముదాన సతతము ॥

పరాశక్తి నామొక చిత్తము దా-మరాకు నీరు విధము తల్లడి-
ల్లరాకు అందున కేమి ఫలము శం-బరారి వైరికి అర్ధశరీ
పురాణ పురుషుడగు రామునికి యా-పురారికిని నీకు రాజధరి మ-
చ్చరాన వేరెంచ రాకు యను త్యాగ-రాజునిక విడన రాను సతతము ॥

౮. తోడి—రూపక.

పల్లవి

ఎవరు తెలియ బోయ్యేరు నీ మహిమలు ॥ ఎ ॥

అనుపల్లవి

భువిలో వారము నాగపురమున కనుగొంటి-
లవలేశమైనను నీలాయతాక్షి సామర్థ్య ॥ ఎ ॥

చరణములు

కనకబంగరు వల్వగట్టి నిర్జరతరు-విరులను కొప్పునిండజుట్టి సొగసుమీర-
కరమున చిలుకనుబట్టి అదియుగాక-హరుని యట్టిట్టాడించినట్టి నీ లీలను ॥
హరిబ్రహ్మాదులు నిన్నుగొల్వ ఆవేళల సుర-
విరిబోణులందముగొనిల్వ అమరవార-
తరుణులు నాట్యముచే గొల్వ అన్నియుజూచి-
కరుణారసముజిల్కబిల్వ అట్టి నీ దయ ॥ ఎ ॥
నాగ భూషణునికి రాణివైన నిన్ను వి-
నాగ యెవ్వరు నీలవేణి భక్తుల పాలి-
భాగధేయమైన శర్వాణి సంతతమును-
త్యాగరాజు బల్కిన వాణి ప్రియమైనట్టి ॥ ఎ ॥

౯. తోడి—ఆది.

పల్లవి

గతి నీవని నే కోరి వచ్చితి తల్లి పరాకా ॥ గ ॥

అనుపల్లవి

మతిని మోహానతకి స-మ్మతిని శ్రీప్రవృద్ధ శ్రీ-
మతి నీ పదయుగముల నే నెరన-మ్మితిని బ్రోవ్రమిక నిజ దాసులకు ॥

పరమా శ్రీతపస్తీర్థన-గరమందు నెలకొన్న-పరమానంది పొగడ-
తరమా బ్రహ్మకైనను-ధరలో నీసరి గానా తల్లి నీవాడను గానా-
పరితాపము లెల్ల తొలగ యారక-పురనాథులు జతగూడి యభీష్ట-
వరము లిచ్చు దైవము నీవను మను-స్థిరమతులై గాచినారు గనక॥ గ॥
ఈపురమున బాగు-కాపురము సేయువా-రే పుణ్యము జేసిరో-
శ్రీపురవిలయ-ప్రాపు కోరియున్నాను అంబ పరుల నేను వేడగ లేను-
జూపు జూపు సేయక నీవే దరి-దాపు గాని అన్యులెవరు నాయెడ-
రేపు మాపనక నీ మహిమలు బహు-గోపుర ముగాని సుజని ॥ గ ॥
రాకాశశివదనె సర్వలోకనాయకి-వినుమా నేకి తెల్పు-
ల కాదియా-నీ కటాక్షము చేత-యేక చిత్తమైనందున అంబ-
ఇాక నిర్దయ యెందుకు-నీకని ధన ధాన్యముల కొరకు యీ-
లోకుల నేమాటమాటకు డుగుట చౌకగాని నీ-
కీర్తికి నెందాకవిన్నవింతు త్యాగరాజుని ॥ గ ॥

౬. దేశికతోడి—చాపు

పల్లవి

ఇన్నాళ్ల వలె వింత సేయకే-నీవాడ నిపుడైతి ధర్మాంబికె ॥ ఇ ॥

అనుపల్లవి

అన్యుల నెరనమ్మువల్ల ఫలము లే-దమ్మ ఓధర్మాంబికె ఓజనని॥ ఇ॥

చరణములు

ఎన్నరాని జననములెత్తి నా తరమా వ-ర్ధనరాదా ధర్మాంబికె-
మనసున విషయాదు లంటనీక నన్ను-మన్నించు ధర్మాంబికె ఓజనని ॥
కామాది గుణముల చేత గాసిలేక-కరుణించు ధర్మాంబికె
నీమాయల చేత తగిలింపకే ఓ నిరు-పమ ధర్మాంబికె ఓజనని ॥ ఇ ॥
అలరుచు వచ్చు యర్భకుని తల్లి రీతి-యానుకో ధర్మాంబికె-
మలయజగంధి సందడియని-మనసున మరవకే ధర్మాంబికె ఓజనని॥ ఇ॥
కలువరించిన నన్ను జూచి నీ మనసేల-కరుగదే ధర్మాంబికె-
గిలుకు సొమ్ములతోను శిశువుకు-పాలు తాగించిన ధర్మాంబికె ఓజనని॥
కలకలమని పాల వెలసి నీ ముఖమును-కనుపింపు ధర్మాంబికె-
లలిత గుణము కల్గు లలిత విద్యా-విలాసిని ధర్మాంబికె ఓజనని ॥ ఇ ॥

ఆటలకై బలికినాడని యొంచ-కాంబికె ధర్మాంబికె-
నాటి మొదలుకొని నమ్మినవాడను-నళినాక్షధర్మాంబికె ఓజనని ॥ ఇ ॥
పాదములకు నేను పలుమారు మ్రొక్కితి-పావని ధర్మాంబికె-
పేద సాదల భాగ్యము నీవనుచు-పెంచితి ధర్మాంబికె ఓజనని ॥ ఇ ॥
రాజీవ భవునకు పొగడ తరమా ని-రంజని ధర్మాంబికె-
రాజశేఖరి త్యాగరాజుని సతతము-రక్షించు ధర్మాంబికె ఓజనని ॥ ఇ ॥

౭. అసావేరి—ఆది

పల్లవి

సారి వెడలిన యీ కావేరిని జూడరే ॥ సా ॥

అనుపల్లవి

వారు వీరనుచు జూడక తాన-వ్వారిగాభీష్టముల నొసంగుచు॥ సా ॥

చరణములు

దూరమున నొక తావున గర్జన భీకర మొక తావున నిండు కరుణతో-
నిరతముగా నొక తావున నడుచుచు-వర కవేరకన్యకామణి ॥ సా ॥
వేడుకగా కోకిలలు మ్రోయుగను-వేడుచు రంగేశుని జూచి మరి-
రేడు జగములకు నీవనసై తా-ముందు రెండు నది నాథుని జూడ॥ సా ॥
రాజరాజేశ్వరి యని పొగడుచు-జూచి సుమముల ధరామరగణములు-
పూజ లిరుగడల సేయగ త్యాగ-రాజ సన్నుతురాలై ముద్దుగ ॥ సా ॥

౮. సావేరి—ఆది

పల్లవి

కన్నతల్లి నీవు నాపాల-కలుగ గాశి జెందనేల నమ్మ ॥ క ॥

అనుపల్లవి

వెన్న యుండ నేతి కేవ్వరై నా-వ్యసన పడుదురా త్రిపురసుందరి॥ క ॥

చరణములు

ఎల్లవారి ధనము లశ్వములు మరి-యెక్కువైన గట్టి మిద్దెలన్నియు-
కల్లగాని కన్న వారల గాచు సు-ఖయు సున్న యనుచును-
ఉల్లమునను బాగ దెలుసుకొంటిని-యూరక ధనికుల సంభాషణ నే
నొల్ల మాయలని దెలిసి రజ్జుపై-నురగ బుద్ధి జెందనేలనమ్మ నను ॥ క ॥

పలుకు మంచిగాని బాంధ-వులు మరి భావమరదు లక్క- లన్నత-
మ్ములు కలిమి జూచువారు లేమని క-నుల గానరారు యనుచును-
దలచు కొన్న వెనక వారి మాయల త-గల జాలనమ్మ మరి మరీచి-
కలను జూచి నీరనుచు భ్రమసి-కందురా ఆదిపుర విహారిణి నను ॥ క ॥
కనక భూషణములు బెట్టి మరియు సా-గసు జేసి పాలు బోసి పెం-
చిన తనువు సతముగాదు నిర్మల-తన మించుక లేదు యనుచును-
అనుదిన మొనరించు సత్క్రి-య నీ-కని పల్కిన త్యాగరాజ రక్షకి-
నిను మన్నిట నీవనెరిగి వేల్పులు వే-రని యెందుర త్రిపురసుందరి ॥ క ॥

సావేరి—ఆది

పల్లవి

పరాశక్తి మను-పరాద నాపై-పరాకేలనమ్మ ॥ ప ॥

అనుపల్లవి

పురాణి ధర్మసంవర్ధని శ్రీ-పురాధీశ్వరి రాజశేఖరి ॥ ప ॥

చరణములు

వరాహి ధర దే-వరాజ జలజ భ-వ రాక్షసాదులు-వరాలు కోరు-
వరాననె నగ-వరాత్మజై ముని-వరార్చితె నను బ్రో-వరాదా ఓ ॥ ప ॥
విశాల నయనె కు-శాలుగా నీ-దు సేవ జేసి త్రి-దశాధిపాదు-
లు శాశ్వతులై పర-వశాల నతసే-య శాంతమున జూ-చు శాంభవి ఓ॥
నిరాపరాధుల-నిరాకరించే-దురాత్మకుల నిం-దురాక సేయ-
గరాద వశత్యా-గరాజనుత శుభ-దరామసోదరి ధరాధరనుతె ॥ ప ॥

౧౦. సింధురామక్రియ—దేశాది

పల్లవి

దేవాదిదేవ సదాశివ-దిననాథ సుధాకర దహనయన ॥ దే ॥

అనుపల్లవి

దేవేశ పితామహ మృగ్యశమా-ది గుణాభరణ గౌరీరమణ ॥ దే ॥

చరణము

భవచంద్ర కళాధర నీలగళ-భానుకోటి సంకాశ శ్రీశనుత-
తవ పాద భక్తిం దేహి దీనబంధో-దరహాస వదన త్యాగరాజనుత ॥

౧౧. సావేరి—చాపు

పల్లవి

కర్మమే బలవంత మాయ తల్లి-కాయారోహణుజాయె ॥ క ॥

అనుపల్లవి

నిర్మలమగు నాగపురమున నెలకొన్న-
నీలాయతాక్షి సకలలోక సాక్షి ॥ క ॥

చరణములు

ధరను ధనికుల కోరి నా-పరితాపము దీర్ప లేరైరి యని-
సరగున నే బయలుదేరి వచ్చి-పరమపావని నీ సన్నిధి జేరి నా ॥ క ॥
వారిధి మదిగ్రహించి యీ వసుధకు తారా నెంచి నిన్ను-
సారెకు కని తలవంచి యుండు-ధీరతనము కలుగు నిను పొడగాంచి నా॥
కాసాస లేని నా మదికి సి-కరుణే ధనమని బల్కి- నిం-
డాసతో వచ్చి సన్నిధికి నిజ-దాసుడైన శ్రీత్యాగరాజునికి ॥ క ॥

౧౨. సావేరి—ఆది

పల్లవి

నీవు బ్రోవవలెనమ్మ నను-నిఖిలలోక జనని ॥ నీ ॥

అనుపల్లవి

దేవి శ్రీధర్మసంవర్ధని దివ్య-దర్శన మొసగి సంతతము ॥ నీ ॥

చరణములు

నీవలె కరుణాసాగరి యీ జగాన-నే వెతకి కనుగొనగా నెక్కడ గాన-
పావనమగు శ్రీపుత్పంచనదీశ్వరుని రాణి నా-
భావములో దొరుకుకొంటి వికమర చెనా-
యీవరకును జేసిన నేరములను-నీవెంచక నలుగురిలో తనకిక-
కావలసిన కోరికలొసంగి-కావుము పతితపావని ధర్మసంవర్ధని ॥ నీ ॥
నాయెడ వంచన సేయక పసిడి శిలాకంజ-
సాయకు అన్నిట నీవని మెచ్చితిగాక-
మాయపుభవసాగర బాధలుయుండాక యెడ-
బాయనినీపదభక్తినొసంగుపరాకా-

కాయజజనకునిసోదరి నీయొక్క-మాయలను తొలగ జేయగ యుండుట-
న్యాయముగాను దయాపరి శుభఫల-దాయకియౌ ధర్మసంవర్ధని ॥ నీ ॥
రాజశిఖామణి సతియయిన శుభాకారి అంబ-
రాజరాజేశ్వరి త్రిజగదాధారి స-
రోజనయని నిమహిమలను తెలియలేరే త్యాగ-
రాజాదిపరమభాగవతహృదయాకారె-
యీ జగతిని గౌరి పరాత్పరి అ-వ్యాజమునను పరిపాలన జేసే-
ఓజగదీశ్వరి నెరనమ్మితి నిను-రాజిగా ధర్మసంవర్ధని ॥ నీ ॥

౧౩. సుప్రదీప—ఆది

పల్లవి

వరశిఖివాహన వారిజలోచన-కురు శం తనుజిత కుసుమశరాయుత ॥

అనుపల్లవి

శరజభవాంబుధ వాహనాది-సురనుత పాద సుగుణకుమార ॥ వ ॥

చరణము

తారక శూర పద్మాసుర తూల-దహన భూధరసుత నందన ధీర-
శ్రీరఘువీర భాగినేయాప్త ఉ-దార ఘృణాకర త్యాగరాజనుత ॥ వ ॥

౧౪. భైరవి—ఆది

పల్లవి

లలితె శ్రీప్రవృద్ధె శ్రీమతి-లావణ్యా నిధిమతి ॥ ల ॥

అనుపల్లవి

తెలివిని వర్ధిల్లు శ్రీ-తపస్తీర్థ నగర నిలయె ॥ ల ॥

చరణములు

తెలియని బాలుడగాదా అంబ-తెలివి నీ సొమ్ముగాదా-
చలము సేయ మరియాదా-చల్లని మాటలు బల్కరాదా ॥ ల ॥
బ్రోచువారిలను లేక-జూచి జూడక పరాకా-
యీసుజనుల వేడగ లేక-నే దాసుడ నీవే గతిగాక ॥ ల ॥
కన్నతల్లి శుభవదనె మీ-యన్న దయకు పాత్రుడనె-
తిన్నగ శరణు జొచ్చితినే-త్యాగరాజ మానస సదనె ॥ ల ॥

౧౫. రీతిగౌళ—ఆది

పల్లవి

బాలె బాలేందు భూషణి-భవరోగ శమని ॥ బా ॥

అనుపల్లవి

ఫాలలోచని శ్రీధర్మసంవర్ధని స-కల లోక జనని ॥ బా ॥

చరణములు

శీలె నను రక్షింపను జా-గేలే పరమపావని సుగుణ- బా ॥
జాలె నతజన పరిపాలన-లోలె కనకమయ సు-
చేలె-కాలవైరికి ప్రియమైన యి-ల్లాలవై యిందు వెలసినందుకు-
శ్రీలలితె నీ తనయుడని నను కు-శాలుగా బిలువవలెనమ్మ ॥ బా ॥
సారె సకల నిగమ వన సం-చారె చపలకోటి నిభశ-
రీరె దేవతాంగన పరి-వారె పామర జన-
దూరె కీరవాణి శ్రీపంచనదపుర వి-హారివై వెలసినందు కిక నా-
నార కోటులనెల్ల సహించి-గారవింపవలెనమ్మ శివె ॥ బా ॥
రామె ప్రణతార్తిహరాభి-రామె దేవకామిని ల-
లామె త్యాగరాజ భజన స-కామె దుర్జనగణ-
భీమె నా మనసు నీచరణముల సదా-నేనుముంగో పూజ జేయని శ్రీ-
రామసోదరివై వెలసిన శ్రీశ్యామలె ధర్మసంవర్ధని ॥ బా ॥

౧౬. ఖరహరప్రియ—ఆది

పల్లవి

కోరి సేవింపరారే-కోర్కె లీడేర ॥ కో ॥

అనుపల్లవి

శ్రీరమణీకరమౌ కో-వూరి సుందరమూర్తిని ॥ కో ॥

చరణము

సురులు నెమ్మెవన్నె బంగారు-విరులచే పూజించగ భూ-
సురులు సనకాది మౌని-వరులు నుతింపగ-
శిరులిత్తుననుచు కొలువై యుండే-శ్రీసౌందర్యనాయకి-
వరుని శ్రీత్యాగరాజ-వరదుని పరమాత్ముని హరుని ॥ కో ॥

౧౭. చిత్తరంజని—ఆది

పల్లవి

నాదతను మనిశం శంకరం-నమామి మే మనసా శిరసా ॥ నా ॥

అనుపల్లవి

మోదకర నిగమోత్తమ సామ-వేదసారం వారం వారం ॥ నా ॥

చరణము

సద్యోజాతాది పంచ వక్త్రజ-సరిగమపధని వర సప్తస్వర-
విద్యాలోలం విదళితకాలం-విమల హృదయ త్యాగరాజ పాలం ॥ నా ॥

౧౮. మధ్యమావతి—ఆది

పల్లవి

ముచ్చట బ్రహ్మాదులకు దొరుకునా-మదితులార జూతాము రారే ॥

అనుపల్లవి

పచ్చని దేహిని పరమ పావనిని-పార్వతిని దలచుచును హరుడేగే ॥

చరణములు

చల్లర వేల్పుల రీతి నరుల కర-పల్లవములను తట్టుకొనుచు బిరుదు-
లెల్ల మెరయ నిజభక్తులు పొగడగ-ఉల్లము రంజిల్ల
తెల్లని మేనున నిండు సొమ్ములతో-మల్లెహారములు మరిశోభిల్లగ-
చల్లని వేళ సకల నవరత్నపు-పల్లకిలో వేంచేసి వచ్చే ॥ ము ॥
హితమైన సకల నైవేద్యంబుల స-మ్మతమున అడుగడుగు కారగింపుచు-
మితములేని యుపచారములతో-నతిసంతోషమున సతతము జ-
ప తపముల నొనరించే-నతజనుల కభీష్టము లవ్వారిగ-
వెతకి యొసగుదుననుచు పంచనదీ-పతి వెడలి సొగసు మీరగ వచ్చే ॥
భాగవతులు హరినామ కీర్తనము-బాగుగ సుస్వరములతో వింత-
రాగములను యాలాపము చేయు వై-భోగములనుజూచి-
నాగభూషణుడు కరుణానిధియై-వేగమే సకలసుజన రక్షణమున-
జాగరూకుడై కోర్కెలనొసగే-త్యాగరాజు తాననుచును వచ్చే॥ ము ॥

౧౯. మధ్యమావతి—త్రిపుట

పల్లవి

దేవ శ్రీతపస్తీర్థపురనివాస-దేహి భక్తి మధునా ॥ దే ॥

అనుపల్లవి

పావన ప్రవృద్ధ శ్రీమతిహృ-ద్భవన సకలజగ-దవన శ్రీమహా ॥ దే ॥

చరణములు

పాశహస్త గణేశ హరణ ప-లాశనారినుతేశ వరద కు-
శేశయారిధరాశ రేభమృ-గేశ సప్తఋషీశ దేవ ॥ దే ॥

నీలగళ సుర జాల నుత నత-పాలగిరిశ విశాల ఫాలకృ-
పాలవాల సుశీల గౌరీ-లోల శివ మాం పాలయాద్భుత ॥ దే ॥

నాగపూజిత నాగదనుజ హ-రాగమర్దన నాగాధిపవిను-
తాగణితగుణ రాగమదదూ-రాఘహర శ్రీత్యాగరాజ ॥ దే ॥

౨౦. కేసరి—దేశాది

పల్లవి

నన్ను కన్న తల్లి నా భాగ్యమా-నారాయణి ధర్మాంబికె ॥ న ॥

అనుపల్లవి

కనకాంగి రమాపతి సోదరి-కావవే నను కాత్యాయని ॥ న ॥

చరణము

కావు కావుమని నే మొరబెట్టగా-కమలలోచని కరగుచుండగా-
నీవు బ్రోవకుంటె ఎవరు బ్రోతురు స-దా వరంబొసగు త్యాగరాజనుతే॥

౨౧. మధ్యమావతి—ఆది

పల్లవి

వినాయకునివలెను బ్రోవవే నిను-వినా వేల్పు లెవరమ్మ ॥ వి ॥

అనుపల్లవి

అనాథరక్షకి శ్రీకామాక్షి సుజనాఘమోచని శంకరి జనని ॥ వి ॥

చరణములు

గరాధములకును వరాలొసగనుం-డ రాములై భూసురాది దేవతు-
లు రాయడిని జెందరాను దయ జూ-డ రాదా కాంచీపురాది నాయకి॥

పితామహుడు జనహితార్థమై ని-న్ను తా తెలియ వేడ తాళిమి గల యు-
వతార మెత్తికను తామసము సే-య తాళజాలము నతార్తి హారిణీ॥ వి
పురాన దయచే గిరాలు మాకుని-కి రాజేసి బ్రోచు రాజధరి త్యా- ॥
గరాజుని హృదయ సరోజ మేలై-న సోదరి పరాశక్తి నను ॥ వి ॥

౨౨. కాంభోజి—చాపు

పల్లవి

మహిత ప్రవృద్ధ శ్రీమతి-గుహ గణపతి జనని ॥ మ ॥

అనుపల్లవి

పాహి వదనజిత సుధాకరె శ్రీకరె-పాహి సుగుణ రత్నాకరె॥ మ ॥

చరణములు

దేహిచరణభక్తిమఖిల-దేహినిసదాశుభఫల-
దేహిమగిరితనయైవై-దేహోపసహోదరి ॥ మ ॥
వాహినీశ సన్నుతె న-వాహిభూష నల్లభే భ-
వాహి నీలకంఠిసింహ-వాహిని జనని ॥ మ ॥
పార్థసన్నుతప్రియెప-దార్థపుణ్యదూరెకామి-
తార్థఫలదశ్రీతప-స్త్రీర్థపురనివాసిని ॥ మ ॥
రాజశేఖరాత్మభూవి-రాజరాజసన్నుతె స-
రోజదళనిభాక్షి త్యాగ-రాజభాగ్యదాయకి ॥ మ ॥

౨౩. శహాన—ఆది

పల్లవి

ఈ వసుధ నీవంటి దైవము-నెందు గానరా ॥ ఈ ॥

అనుపల్లవి

భావుకము కల్గి వర్ధిల్లు-కోవూరి సుందరేశ గిరీశ ॥ ఈ ॥

చరణము

ఆసచే అర నిమిషము నీ పుర-వాస మొనర జేయువారి మది-
వేసట్ల లెల్లను తొలగించి ధన-రాసుల నాయువులు-
భూసుర భక్తియు తేజమున నొసగి-భువనమందు కీర్తి కల్గజేసే-
దాసవరద త్యాగరాజ హృదయ ని-వాస చిద్విలాస సుందరేశ॥ ఈ ॥

౨౮. నారాయణగౌళ—ఝంప

పల్లవి

దర్శనము సేయ నా తరమా ॥ ద ॥

అనుపల్లవి

పరామర్శించి నీవు నను-మన్నించవలెను శివ ॥ ద ॥

చరణములు

గోపురంబులను కడు గొప్ప కంభముల భూ-
స్థాపితంబగు శిలల తరుణులాటలను-
దీపాల వరసలను దివ్య వాహనములను-
పాపహర సేవించి బాహ్యముఖుడైతి శివ ॥ ద ॥
తరలి పదియారు ప్రదక్షిణము లొనరించి-
పరనింద వచనముల-బాగుగాడుచును-
ఒరులభామలజూచు-చుప్పొంగితినిగాని-
వరశివాత్మరయుగజ-పముచేయనైతి శివ ॥ ద ॥
హాటక సమంబైన యద్భుతాకృతిని నే-
నాటజేసుకొని హృన్నాళకమునను మాటి-
మాటికి జూచి నైమరచి యుండేది-
యాటలా త్యాగరాజార్చిత పాద శివ ॥ ద ॥

౨౯. శంకరాభరణ—రూపక

పల్లవి

శంభో శివ శంకర గురు-అంభోరుహ నయన ॥ శం ॥

అనుపల్లవి

ధరణీధర వరభూషణ-సురసేవిత చరణ ॥ శం ॥

చరణములు

తరుణారుణ కిరణాభ సు-చరణ సురహరణ ॥ శం ॥
కనుమియ్యా నిగమ సన్నుత-హిమగిరిజా రమణ ॥ శం ॥
శమనాంతక విమలాంగ ప-రమ కారుణ్యనిధే ॥ శం ॥

సమలంకృత కమలాహిత-కమలాసుత హరణ ॥ శం ॥
నతపోషణ హిత భాషణ-ధృతచారు కురంగ ॥ శం ॥
మతభేద పతిత మానవ-మద సంతత భంగ ॥ శం ॥
సుతపోధన హితకర పా-లిత త్యాగరాజ ॥ శం ॥

౨౬. శంకరాభరణ—ఆది

పల్లవి

సుందరేశ్వరుని జూచి-సురుల జూడ మనసు వచ్చునా ॥ సుం ॥

అనుపల్లవి

అందము గల వగ కౌశికి సమాన-మైన గోపురమందు వెలయు వా ॥

చరణములు

చరణములను బంగారు నూపురములు-కరముల రవ కంకణ యుగములు-
శేఖరకరముఖమున కస్తూరి తిలకము-మెరయుచునుండే లావణ్యము గల॥
ఒకచో బ్రహ్మాది సురులు-ఒకచో నిర్జర వారతరుణులు-
ఒకచో తుంబురు నారదాదులు-ఒకచో భక్తులెల్ల పాడే ॥ సుం ॥
రాజరాజునికి చెలికాడయిన-రాజశేఖరుని గోపుర నిలయుని-
రాజసగుణ రహితుని శ్రీత్యాగ-రాజ పూజితుని రజితగిరీశుని ॥ సుం ॥

౨౭. ఆరభి—ఆది

పల్లవి

అంబ నిను నమ్మితి నంటే-నీ కనుమాన మేమమ్మ ॥ అం ॥

అనుపల్లవి

శంబరవైరి జనక సోదరిని-శరణు జొచ్చి మనసార శ్రీజగ ॥ దం ॥

చరణములు

గీర్వాణ గణాధారి అంబ-శర్వాణి యఖండాకారి-
పర్వతరాజ మనోజ్ఞ కుమారి-నిర్వాహము లేక మదిని కోరి ॥ అం ॥
సురవైరి కదనశౌర్యా అంబ-వరుణాలయ సమ గాంభీర్యా-
సర్వజిత కోకిల రవ మాధుర్యా-పరితాపము తాళకను సుచర్యా ॥ అం ॥
శర్మదాయకి గౌరి దు-ష్కర్మ కలుష వనకుఠారి-
నిర్మల త్యాగరాజ హృచ్చారి-ధర్మసంవర్ధని ఓంకారి ॥ అం ॥

౨౮. ఆరభి—చాపు

పల్లవి

సుందరి నిను వర్ణింప బ్రహ్మాది-సురులకైన తరమా ॥ సుం ॥

అనుపల్లవి

కుందరదన సనందనాది-వందిత నేనెంత త్రిపుర ॥ సుం ॥

చరణములు

కలకలమను ముఖ కళలను గని-కలువల రాజు భువికి రాడాయె-
చెలగు నీలావణ్యమును గని-యలనాడే వల రాజు గానక పోయె-
నిలవరమగు నీ గంభీరమును జూచి-జలరాజు జడ వేసుడాయె-
బలమైన ధీరత్వమును కని కనకా-చలుడు తా శిలరూపుడాయె త్రిపుర ॥
కనులను కని సిగ్గు బడి గండు-మీనులు వనధి వాసము చేయనాయె-
జనని నీ చిరునవ్వు కాంతిసోకి-శివుడనుపమమౌ శుభ్రుడాయె-
మినుకు సొమ్ములచేల కాంతుల-మెరుపుల కని నిమిషము నిల్వడాయె-
కనకాంగి నీ స్వరమును విని వాణీమ-గునింజిహ్మమున పూనికాయె త్రిపుర॥
పావనమును జేయు బిరుదుని కని భక్త-పాపము పారి పోనాయె-
యేవేళ నీ దయచేత సత్కవులెల్ల-కావ్యములను చేయనాయె-
మా వరునికి చెల్లెలను సంతోషము దేలి పెద్దలు బల్కనాయె-
భావించి నీ పాదమున త్యాగరాజు-భావుక మనుకోనాయె త్రిపుర ॥

౨౯. అఠాణ—ఆది

పల్లవి

ఇలలో ప్రణతార్తి హరుడనుచు-పేరెవరిడిరే శంకరుడని నీ ॥ ఇ ॥

అనుపల్లవి

దలచి కరగి చిరకాలము పదముల-
దండమిడిన నాయెడ దయ లేదాయె ॥ ఇ ॥

చరణము

కరచరణయురము నొసలు భుజములు-ధరణి సోకి మ్రొక్కగ లేదా-
శరణనుచును మొరలిడ లేదా-పంచనదీశ త్యాగరాజనుత నీ ॥ ఇ ॥

౩౦. అఠాణ—ఆది

పల్లవి

అమ్మ ధర్మసంవర్ధని యాదుకోవమ్మ మా ॥ య ॥

అనుపల్లవి

ఇమ్మహిని నీ సరి యెవరమ్మ శివుని-కొమ్మ మా ॥ య ॥

చరణములు

ధాత్రి ధరనాయక ప్రియ-పుత్రి మదనకోటి మంజుళ-
గాత్రి అరుణ నీరజదళ-నేత్రి నిరుపమశుభ గా-
యత్రి పీఠనిలయె వరహస్తధృత వలయె పరమ ప-
విత్రి భక్తపాలన ధురంధరి-వీరశక్తి నే నమ్మినా ॥ న ॥
అంబ కంజుకంఠి చారుక-దంబ గహనసంచారిణి-
బింబాధర తటిత్కోటి-నిభాభరి దయావారినిధే-
శంబరారి వైరి హృచ్ఛంకరి కౌమారి స్వరజిత-
తుంబురు నారద సంగీత మాధుర్యా-దురితహారిణి మా ॥ య ॥
ధన్యే త్ర్యంబకే మూర్ధన్యే పరమ యోగి హృదయా-
మాన్యే త్యాగరాజ కుల శ-రణ్యే పతితపావని కా-
రుణ్యసాగరి సదా అపరోక్షము గారాదా సహ్యా-
కన్యా తీరవాసిని పరాత్పరి-కాత్యాయని రామ సోదరి మా ॥ య ॥

౩౧. పంతువరాళి—రూపక

పల్లవి

శంభో మహాదేవ-శంకర గిరిజారమణ ॥ శం ॥

అనుపల్లవి

శంభో మహాదేవశరణాగతజనరక్షకాం-
భోరుహలోచన పదాంబుజ భక్తిం దేహి ॥ శం ॥

చరణము

పరమదయాకరమృగధరధరగంగాధరధరణీ-
ధరభూషణత్యాగరాజవరహృదయనివేశ-
సురబృందకిరీటమణివరనీరాజితపదగో-
పురవాససుందరేశగిరీశపరాత్పరభవహర ॥ శం ॥

32. బేగడ—రూపక

పల్లవి

సుందరి నన్నిందరిలో-జూచి బ్రోవవమ్మ ॥ సుం ॥

అనుపల్లవి

సందడియని యిందుముఖి జాలము వద్దమ్మ త్రిపుర ॥ సుం ॥

చరణములు

బాలె పాలిత సురబాలె గమనజితమ-రాళె స్వకృతాఖిల-
లీలె తిలకాంకిత ఫాలె నీ భక్తియు మేలె నీ దయ రాదా యేలె తల్లి త్రిపుర॥
వాణి వినుతె శుకపాణి వర శేషవేణి లలితె క-
ల్యాణి సాంబశివుని రాణి మాధుర్య-వాణి నమ్మితి పూబోణి॥ సుం ॥
వారీశ స్తుత గంభీరి యాదిపుర వి-హారి దీనజనాధారి నగరాజ కు-
మారి దుష్కర్మ విదారి త్యాగరాజు-కోరియున్న త్రిపుర ॥ సుం ॥

33. పంతువరాళి—ఆది

పల్లవి

శివ శివ శివ యనరాదా ॥ శి ॥

అనుపల్లవి

ఓరి భవ భయ బాధల నణచుకోరాదా ॥ శి ॥

చరణములు

కామాదుల తెగ కోసి పర-భామల పరుల ధనముల రోసి-
పామరత్వము నెడబాసి అతి-నేమముతో బిల్వార్చన చేసి ॥ శి ॥
సజ్జన గణముల గాంచి ఓరి-ముజ్జగ దీశ్వరులని మతి నెంచి-
లజ్జాదుల తొలగించి తన హృ-జ్జలజములను తా పూజించి ॥ శి ॥
ఆగమముల నుతియించి-బహు బాగులేని భాషలు చాలించి-
భాగవతులతో పోషించి ఓరి-త్యాగరాజ సన్నుతుడని యెంచి ॥ శి ॥

34. శుద్ధసావేరి—ఆది

పల్లవి

దారిని తెలుసుకొంటి త్రిపురసుం-దరిని నే శరణంటి॥ దా॥

అనుపల్లవి

మారుని జనకుడైన మాదశరథ కు-మారుని సోదరి దయాపరి మోక్ష॥

చరణములు

అంబ త్రిజగదీశ్వరి ముఖజిత విధు-బింబ యాదిపురమున నెలకొను కన-
కాంబరి నమ్మిన వారికభీష్ట వ-రంబు లొసగు దీన లోకరక్షకి।
అంబుజ భవ పురుహూత సనందన-తుంబురు నారదులందరు నీదు ప-
దంబునుకోరి సదా నిత్యానం-దాంబుధిలో నోలలాడుచుండే ॥ దా ॥
మహదైశ్వర్య మొసగి తొలి కర్మ-గహనమునను గొట్టి బ్రోచు తల్లి-
గుహ గజముఖ జనని యరుణ పంకే-రుహనయనె యోగి హృత్సదనె।
తుహినాచల తనయా నీ చక్కని-మహిమాతిశయంబుల చేతను యీ-
మహిలో ముని గణములు నీ ప్రకృతి వి-రహితులై నిత్యానందులైన॥
రజిత మణిగణ భూషణి మదగజ-రాజ గమని లోకశంకరి దనుజ-
రాజ గురు దివాసర సేవ తన-కేజన్మ ఫలమో కనుగొంటిని।
ఆ జన్మము పెద్దలు తమ మదిలో-నీ జపమే ముక్తి మార్గ మనుకొన-
రాజశేఖరుండగు శ్రీత్యాగ-రాజ మనోహరి గౌరి పరాత్పరి ॥ దా ॥

38. కల్యాణి—ఆది

పల్లవి

సుందరి నీ దివ్య రూపమున-జూడ తనకు దొరికెనమ్మ ॥ సుం ॥

అనుపల్లవి

మందగమన నీ కటాక్ష బలమో-ముందటి పూజాఫలమో త్రిపుర ॥

చరణములు

భువిలో వారమౌ శ్రీమదాది-పురమున నెలకొన్న నీ సొగసువిని-
సువివేకులైన బ్రహ్మాది-సురులు గుంపుగూడి-
కలివాసరపు సేవ కనుంగొన కలుగునా యని కరగుచు మదిలో-
దివిదత్తరము బడుచు నుండగా-దీనజనార్తి హారిణి త్రిపుర ॥ సుం ॥
కలిలో దీనరక్షకి యని సభ-కలిగిన తావున పొగడుదునమ్మ-
సలలిత గుణ కరుణా-సాగరి నీసాటి యెవరమ్మ-
అలసి వచ్చినందుకు నా మనసు-హాయిజెందునాయని యుండగ మరి-
కలకలమని సురసతులు వరుసగా-కొలుపు శుక్రవారపు ముద్దు త్రిపుర ॥

నన్ను కన్న తల్లి నాజన్మము-నాకు సఫలమాయనమ్మ యిపుడు-
ఘన దారిద్రునికి పైకమువలె-కనుల పండువగా-
వనజనయన వినుము యెండు పైరులకు-వలె శుభదాయకి కామ-
జనకుని సోదరి శ్రీత్యాగరాజు మనోహరి గౌరి ॥ సుం ॥

3౮. సారంగ—చాపు

పల్లవి

ఏహి త్రిజగదీశ శంభో మాం-పాహి పంచనదీశ ॥ ఏ ॥

అనుపల్లవి

వాహినీశరిపునుత శివ సాంబ-దేహి త్వదియ్య కరాబ్జావలంబం ॥ ఏ ॥

చరణములు

గంగాధర ధీర నిర్జర రిపు-పుంగవ సంహార-
మంగళకరపుర భంగవిధృత సుకు-రంగాప్త హృదయాబ్జభృంగ శుభాంగ ॥
వారణాజిన చేల భవనీరధి-తారణ సురపాల-
క్రూర లోకాభ్రసమీరణ శుభ్రశ-రీర మామకాఘహర పరాత్పర ॥
రాజశేఖర కరుణాసాగర నగ-రాజాత్మజరమణ-
రాజరాజ పరిపూజితపద త్యాగ-రాజరాజ వృషరాజాధిరాజ ॥ ఏ ॥

3౯. కల్యాణి—ఆది

పల్లవి

శివే పాహి మా మంబికే-శ్రిత ఫలదాయకే ॥ శి ॥

అనుపల్లవి

కావేరిజోత్తరవాసిని-కాత్యాయని ధర్మసంవర్ధని ॥ శి ॥

చరణములు

స్వభావమౌ నీ ప్రభావము మహా-నుభావురాలైన భారతికి పొగ-
డ భారమై యుండ భావజారా-తిభావ నే నెంత భాగ్యదాయకి ॥ శి ॥
కలార్థమిది శశికలాధరి యుప-వలాంగ మాయా విలాసిని స-
కలాగమనుతె భళారియన శుభ-ఫలా లొసగు పరమ లాలనమ్మున ॥
చరాచరమయి కరారవిందము-న రామచిలుకను బిరాన బూని-
పరాకు జూడగాను శ్రీహరి-వరాప్తుడగు త్యాగరాజ వినుతే ॥ శి ॥

3ఉ. కల్యాణి—రూపక

పల్లవి

నమ్మి వచ్చిన నన్ను-నయముగాను బ్రోవవే ॥ న ॥

అనుపల్లవి

కొమ్మని వరముల నొసగె-కోపూరి సుందరేశ న ॥

చరణము

వేద పురాణాగమ శాస్త్రాదులు గుమిగూడి-
పాదములను గనజాలక బతిమాలి వేడి-
నాదరూప శ్రీ సౌందర్యనాయకీపతె భేద-
వాదరహిత శ్రీత్యాగరాజ వరదాయక ॥ న ॥

3ఊ. కల్యాణి—రూపక

పల్లవి

ఈశ పాహి మాం జగ ॥ దీ ॥

అనుపల్లవి

ఆశరగణ మదహరణ వి-లేశయభూష సత్ప్రభు ॥ శ్రీ ॥

చరణములు

శ్రీనాథకరార్చిత దొరకినాల్పులకీదర్శన-
మేనాటితపొఫలమో నీనామముదొరికే-
శ్రీనారదగానప్రియదీనార్తినివారణపర-
మానందార్ణవదేవయనాపజనకసత్ప్రభు ॥ శ్రీ ॥
వ్యాసార్చితపాలితనిజదాస భూలోకకై-
లాసంబనుపల్కులు నిజమే సారెకుగంటి-
నీసాటెవరయ్య నీవేసాక్షాత్కారమున-
వేసటలెల్లతొలిగె నేడే సాఫల్యము జన్మ ॥ మా ॥
సామాదినిగమసంచారసోమాగ్నితరణిలోచన-
కామాదిఖండన సుత్రామార్చితపాద-
హేమాచలచాప నినువినామరెవరు మునిమనో-
ధామ త్యాగరాజప్రేమావతార జగ ॥ దీ ॥

౪౦. యమునాకల్యాణి—రూపక

పల్లవి

విధిశక్రాదులకు దొరుకునా ఇటువంటి స-
న్నిధి వేడుక జూతాము రారె ॥ వి ॥

అనుపల్లవి

సుధీజనరక్షకి ధర్మాం-బుధిశాయి సేవ జూడ ॥ వి ॥

చరణములు

ఉడుపతిముఖులెల్ల వరసగా బిరుదులనుబట్టి-
అడుగడుగుకుజయజయ యనగా ఆ వేల్పుల వేల-
పడుచులు నిజ నాట్యమాడగా సమయమున పసిడిసుమవర్షముగురియగ
వడివడిగా మరకోటులు
తడబడ భూమిని దండములిడగా సం-
తోషమునను కడకంటిని జూచు సొగసు ॥ వి ॥

శ్రీరమణినిజూచిబల్కగ నవరత్నాల హారపుసరులల్లలాడగ ఆ మొలకన
కపు-
సింగారముయంతటను మెరయగా వేళ సనక-
నారదాదులెల్ల పొగడగా కీరమునను పూనినరిగ-
చీరకాంతి మెరయగా శృంగారి కొలువుయుండు శుక్ర-
వారపు సొగసెల్ల జూడ ॥ వి ॥

తరుణారుణ వదన కమలిని-అత్యంతమైన-
కరుణారస పూర్ణ నేత్రిని శ్రీపంచనద-
పురమున నెలకొన్న తల్లి నీ శ్రీత్యా-గరాజ పరిపాలిని సర్వరూపిణి-
శరణాగతవత్సలినివరమణులుధగధగయని-
మెరసేకంకణయుతకరపరదేవిని సేవింప ॥ వి ॥

రెండవ భాగము—శివకీర్తనలు

సమాప్తము.

శ్రీగురుభ్యోనమః
శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలు

మూడవ భాగము—దివ్యనామ సంకీర్తనములు

౧. తోడి రాగం—రూపక తాళం

పల్లవి

రే మానస చింతయ శ్రీరామం ॥ రే ॥

అనుపల్లవి

సాకేతనగర నాథుని-సమానరహిత మావరుని ॥ రే ॥

చరణములు

గతకామజనహృదార్ణవ-కళాధరుని యిళాధిపుని ॥ రే ॥
వినతాతనయార్తి తమో-విభాకరుని శుభాకరుని ॥ రే ॥
భక్తాఘ పయోధర ప్ర-భంజనుని నిరంజనుని ॥ రే ॥
దేవేశ సమారాధ్యుని-దిగంబరుని చిదంబరుని ॥ రే ॥
వందారుబృందారక-వరాభయదుని రాఘవుని ॥ రే ॥
వరత్యాగరాజార్చిత-పదాంబుజుని సదాహితుని ॥ రే ॥

౨. తోడి—ఆది.

పల్లవి

హరియనువాని సరియెవరే ॥ హ ॥

అనుపల్లవి

హరియనువాని సరియెవరే ॥ హ ॥

చరణములు

పలువిధములతలపులురోసి-నిలవరమగుభక్తియుజేసి-
మలయనిమలభేదముకోసి ॥ హ ॥

కరగుచు మదిలో కామించి హరి-చరణములను హృదయమునుంచి-
వరశుకముఖ ధనమని యెంచి ॥ హ ॥
ఈసుఖమెరుగనిజన చెలిమి-వాసుకివిస మేమరికొలిమినిజ-
దాసులసంభాషణబలిమి ॥ హ ॥
ఈజపమును హృదివేవేగ-రాజిల్లగ జేసిన త్యాగ-
రాజనుతుని పేరును బాగ ॥ హ ॥

3. తోడి—చాపు

పల్లవి

ఏమిజేసితేనేమి శ్రీరామ-స్వామి కరుణ లేనివారిలలో ॥ నే ॥

అనుపల్లవి

కామమోహదాసులై శ్రీరాముని-కట్లు తెలియనివారిలలో ॥ నే ॥

చరణములు

ఇమ్ముకలిగితేమి ఇల్లాలికి-సొమ్ముబెట్టితేమి-
కమ్మవిల్తుకేళిని దెలిసేమి-తమ్మికంటివాని కరుణ లేనివారిలలో ॥ నే ॥
సవముజేసితేమి కలిమికి పుత్రో-త్సవము కలిగితేమి-
భువిలో నన్యబీజ జనితునికానియేమి-
శివకర శ్రీరాముని దయ లేనివారిలలో ॥ నే ॥
మేడగట్టితేమి అందున లెందరు-జోడుగట్టితేమి-
చేడియలను మెప్పించదెలిసితేమి-
ఈడులేని రాముని దయ లేనివారిలలో ॥ నే ॥
రాజ్యమేలితేమి బహుజనులలో పూజ్యులైతేనేమి-
ఆజ్య ప్రవాహముతో నన్న మిడితేమి-
పూజ్యుడైన రాముని దయ లేనివారిలలో ॥ నే ॥
గురువు తానైతేనేమి కంటికి మేను-గురువై తోచితేమి-
వరమంత్రిమన్యుల కుపదేశించితేనేమి-
వరత్యాగరాజనుతుని దయ లేనివారిలలో ॥ నే ॥

౪. తోడి—ఝంప

పల్లవి

మున్ను రావణబాధ నోర్వక విభీ-
షణుడు మొరబెట్టగా రామచంద్ర ॥ ము ॥

అనుపల్లవి

మన్నింతుననుచు కులబిరుదులను పొగడిన-
మాటమరచితివో శ్రీరామచంద్ర ॥ ము ॥

చరణములు

మునువజ్రబాధల నోర్వజాలకను-ఇనజుండు నిను రామచంద్ర-
గొనియాడ పరితాపమునజూచి-వాని మదిగొదవ దీర్చిన రామచంద్ర ॥
మును హేమకశిపుబాధల సహింపగలేక-మురహరియన రామచంద్ర-
చనువుతో ప్రహ్లాదుసంతాప-మునుదీర్చి సౌఖ్యమొసగిన రామచంద్ర ॥
మున్ను నీ మహిమ నే విన్నదే గాని స-న్మునివంద్య శ్రీరామచంద్ర-
పన్నగాధిపశయన పాలించి నా వెతలు-పరిహరించవే రామచంద్ర ॥
రాజరాజ విరాజవాహ రవికులజలధి-రాజ రాఘవ రామచంద్ర-
రాజీవనేత్ర భవస్తుత త్యాగ-రాజవందిత రామచంద్ర ॥ ము ॥

౫. దేశికతోడి—త్రిశ్రలఘువు.

పల్లవి

నమోనమో రాఘవాయ అనిశం ॥ న ॥

అనుపల్లవి

శుకనుతాయ దీనబాంధవె నమో-సకలలోక దయాసింధవె ॥ న ॥

చరణములు

నిజసేవక కల్పకతరవె నమో-అజరుద్రాద్యమర సుగురవె ॥ న ॥
దీనమానవ గణపతయెన మో-దానవాంతకాయ సుమతయె ॥ న ॥
వరగజకరతులిత బాహవె నమో-శరజితదానవ సుబాహవె ॥ న ॥
ఆయురారోగ్యదాయినె నమో-వాయుభోజి భోగిశాయినె ॥ న ॥
నూతన నవనీత భక్షిణె నమో-భూతలాది సర్వసాక్షిణె ॥ న ॥
శ్రీలదురితతమో బహురవయె లమో-సతత పాలితాద్భుత రవయె ।
నాగరాజ పాలనాయ నమో-త్యాగరాజ నాయకాయ ॥ న ॥

౬. పున్నాగవరాళి—చాపు

ప ల్ల వి

పాహి కల్యాణ సుందర రామ మాం ॥ పా ॥

అ ను ప ల్ల వి

చదివిన వాడనుగాను రామ-ఇది బుద్ధ్యనుచు తెలియలేను ॥ పా ॥

చ ర ణ ము లు

భజియించుటకు పొద్దులేక రామ-బతిమాలి తిరిగితిందాక ॥ పా ॥
దినదిన ముదరముకొరకు యీ-ధనికుల గాచితీవరకు ॥ పా ॥
ఆలు సుతులపైని ప్రేమ నీ ప-దాల నుంచనైతి రామ ॥ పా ॥
సంసారసుఖము సతమని నామ-సార మెరుగ మరచితిని ॥ పా ॥
విషయసుఖాలు రోయలేక-విర్రవీగి మోసమాయె ॥ పా ॥
శుకసన్నుత నన్ను కన్నతండ్రి-యొకపారి శరణనుకొన్న ॥ పా ॥
తమ్మికన్నుల రఘువీర నిను-నమ్మిన నన్నేలుకోరా ॥ పా ॥
నేరమెంతో జేసినాను యేమి-నేరమనుచు వేడినాను ॥ పా ॥
నిను నమ్మువారిదే మేలు-నీపాదసేవ వెయి వేలు ॥ పా ॥
సాకేతరామ నామీద దయ-లేకుండుటకు మరియాద ॥ పా ॥
శరణయ్య కోసలరాజ మాం-పరిపాలిత త్యాగరాజ ॥ పా ॥

౭. పున్నాగవరాళి—ఆది

ప ల్ల వి

తవదాసోహం తవదాసోహం-తవదాసోహం దాశరథే ॥ త ॥

అ ను ప ల్ల వి

వరమృదుభాష విరహితదోష-నరవరవేష దాశరథే ॥ త ॥

చ ర ణ ము లు

సరసిజనేత్ర పరమపవిత్ర-సురపతిమిత్ర దాశరథే ॥ త ॥
నిన్నే కోరితిరా నిరుపమశూర-నన్నేలుకోరా దాశరథే ॥ త ॥
మనవిన వినుమా మరవ సమయమా-ఇనకుల ధనమా దాశరథే ॥
ఘనసమనీల మునిజనపాల-కనకదుకూల దాశరథే ॥ త ॥
ధరను నీవంటి దైవము లేదంటి-శరణనుకొంటి దాశరథే ॥ త ॥
ఆగమవినుత రాగవిరహిత-త్యాగరాజనుత దాశరథే ॥ త ॥

౮. పున్నాగవరాళి—చాపు

పల్లవి

ఎవరు తెలియను బొయ్యేరు ॥ ఎ ॥

అనుపల్లవి

వివరము లేని పూజలు జేసేరు ॥ ఎ ॥

చరణములు

ముదమున పగుల రూకలకు-పరసుదతుల కాశించి తా గూడుటకు-
ఉదరము నింపుట కొరకు చాల-వూరవూర తిరిగే రావరకు ॥ ఎ ॥

కొన్న తొత్తుల మాట మీర లేక-అన్న తమ్ములు తల్లి తండ్రులు నేర-
మెన్ను టే పనిగాని సారమైన-పన్నగశయన ని పదము నమ్మేర ॥ ఎ ॥

ఆలుబిడ్డలను నమ్మేరు వారికాశించి పరుల కొంపలు ముంచేరు-
కాలునివల్ల నిండారు రామ-కష్టము జెంది భువిని బుట్టేరు ॥ ఎ ॥

పెద్దలతో కల్లలాడి రామ-బుద్ధిలేని ధనికుల తా వేడి-
వద్దనవారితో మోసి ఇల్లు-పొద్దుపోవుటగాని పతితులగూడి ॥ ఎ ॥

ఈసున మరియాద లేదు నిండు-కాసు కల్గినవాని కన్నిట వాదు-
ఆస నీయెడ కల్గబోదు నిజ-దాసులు యెవరో కన చేతగాదు ॥ ఎ ॥

పన్నగ మనకే శక్తియని-అన్న కల్లలరుచును దొంగభక్తి-
అన్న యిదేటి విరక్తి తమ-కన్నతండ్రి యిదియా ప్యాడయుక్తి ॥ ఎ ॥

యోగులు మేనెరుగలేక తమ-కే గతియని ధ్యానింతురుగాక-
భోగిశయను నేలుకోక రామ-త్యాగరాజునిపై నీకింక పరాకా ॥ ఎ ॥

౯. పున్నాగవరాళి—చాపు

పల్లవి

మానస సంచర రే రామ ॥ మా ॥

అనుపల్లవి

వరముని భక్తలోక చర్యా-
పరమపావన నిర్జరవర్యా-ముఖజిత భార్యా ॥ మా ॥

చరణములు

స్వరజిత ఘనరవ మాధుర్యా-
సురవైరి నిచయ తమస్సూర్యా-నిరుప[illegible]ర్యా ॥ మా ॥

వికసిత సరసీరుహ నేత్రే-మకరాంకకోటి సన్నిభ గాత్రే-కౌశికమిత్రే ॥
శుకముఖ వినుత సుచారిత్రే-అకళంక సీతా సుకళత్రే-కరుణాపాత్రే ॥
అగణిత లోక గణాధారే-నగవైరి రిపు జలద సమీరే-దుర్జన దూరే ॥
విగళిత మదహృదయాగారే-నిగమాగమ సంచారే-హరిపరివారే ॥
కమలాసన నుతగుణ గ్రామే-కమలారి శేఖర ప్రియ రామే-వారిద శ్యామే॥
కమలాహృదయ కుముద సోమే-
అమలచిత్త జనరిపు భీమే-గోపికాకామే ॥ మా ॥
వాగీశేంద్ర రుద్రాధీశే-రాగలోభ మదవినాశే-సకలాధీశే ॥ మా ॥
రాగరాజ పూజిత రమేశే-త్యాగరాజ హృదయ నివేశే-సాకేతపురీశే ॥

౧౦. అసావేరి—రూపక.

పల్లవి

నమ్మక నే మోస బోదునట రా-నటరాజ వినుత ॥ న ॥

అనుపల్లవి

దుర్విషయంబులు మనసుని-దూరక జేసే నిను నెర ॥ న ॥

చరణములు

ధన తనయ కళత్రాదుల-తనదని బుద్ధియ్యని నిను ॥ న ॥
బొమ్మరింట్లు గాని నమ్మకు-భవనము యను నిను ॥ న ॥
నెమ్మది లేని జనన మర-ణములు తొలగించే నిను ॥ న ॥
రఘుకుల రత్నమ త్యాగ-రాజార్చిత పదయుగ నిను ॥ న ॥

౧౧. ఘంటా—ఝంప

పల్లవి

రామరామ రామచంద్ర శ్రీ-రామరామ గుణసాంద్ర ॥ రా ॥

అనుపల్లవి

ఘలుఘల్లు నీ కరము బట్టి కీ-కన్నులగంటేమున్నది తరము ॥ రా ॥

చరణములు

నాజూపు నీజూపు సరిగా జేసితే సేయు-నా సుఖము యెవరికి యెరుక ॥
ఇది బుద్ధ్యనుచు యానతియ్య వేరే-వేల్పులేటికి తనకు రామయ్య ॥
చెట్ట బెట్టని నాభీతి రామ-బొట్టు గట్టని కన్యక రీతి ॥ రా ॥
ఎవరికి తగునే బాగ రాజూపు-వలె రామ త్యాగరాజ పరిపాల ॥ రా ॥

౧౨. అసావేరి—ఆది.

పల్లవి

దశరథ నందన దానవ మర్దన-దయయా మాం పాహి ॥ ద ॥

అనుపల్లవి

చాలును మాయా జాలము చేయ-జాలను తోయజాలయా రాయ॥

చరణములు

మనసున నారీమణులను కోరి-జనులతో జేరి జెప్పనీదారి ॥ ద ॥
ధనికుని నెంచి తనువును బెంచి-వసితలగాంచి వదరుకుపొంచి ద ॥
నే పరదేశి నేర్పునగాసి-బాపవే డాసి పావను జేసి ॥ ద ॥
సర్వము నీవు సారెకు రావు-గర్వములు లేవు గ్రక్కున బ్రోవు॥ ద ॥
వలచితి నీలవర్ణ సుశీల-చలమిక యేల స్వామి నే తాళ ॥ ద ॥
సాగరశయన సారసనయన-త్యాగరాజావన తారకసుగుణ ॥ ద ॥

౧౩. ధన్యాసి—చాపు

పల్లవి

శ్రీరామదాస దాసోహం-నీరజనేత్ర నీకేల సందేహము ॥ శ్రీ ॥

అనుపల్లవి

గట్టు కానరాని గుంట రామ-పట్టుకొని దాట నీ పేరు తెప్పంట ॥

చరణములు

కామాదుల నక్కర బాధ దీర్ప-రామయ్య నీచేతి చక్రము లేదా॥ శ్రీ॥
చలచిత్తమను యలలకు రామ-చెలగు నీ వామహస్తము నైరియగును॥
మదమత్సరములను గజముకు నీ-పద కమలాంకుశ రేఖవ్రజము॥ శ్రీ ॥
శోకాదులను పర్వతములు-నీ కరాంకిత వజ్రరేఖచయములు ॥ శ్రీ ॥
అహమను సుజడత్వ మణచి బ్రోవ-సహజమగా నీచేతి శరమును దలచి॥
దుష్కర్మములను కొండ లెగయ సేయ-నిష్కల్మష పవనజూడుండు సదయ॥
జనన మరణమను సుడిని సిల్పు-ఘననైన నీ యాజ్ఞ గాదనె వడిని ॥ శ్రీ ॥
జాతికొక్కరు కూడినారము [illegible] చేత దెలుసుకొంటి నీ నామసారము ॥
పన్నగ భవమతి ఘోరము రామ-నిన్ను వినాస్యదైవములను కోరము॥
వరగుణ రాజాధిరాజ రామ-పరమపావన పాలిత త్యాగరాజ ॥ శ్రీ ॥

౧౮. భూపాల—చాపు

పల్లవి

దీనజనావన శ్రీరామ దానవహరణ శ్రీరామ-
దీనవిమాన శ్రీమీనశరీర శ్రీ ॥ దీ ॥

అనుపల్లవి

నిర్మలహృదయ శ్రీ కార్ముకపాణి శ్రీ-
శర్మఫలప్రద శ్రీ కూర్మావతార శ్రీ ॥ దీ ॥

చరణములు

శ్రీకర సుగుణ శ్రీ శ్రీకరలాలిత శ్రీ-శ్రీకరుణార్ణవ శ్రీ సూకరరూప శ్రీ॥ దీ॥
సరసిజనయన శ్రీ సురపతివినుత శ్రీ-నరవరవేష శ్రీ నరహరిరూప శ్రీ॥ దీ॥
కామితఫలద శ్రీ పామరదూర శ్రీరామ-సామజవరద శ్రీ వామనరూప శ్రీ॥
అఘతిమిరాదిత్య శ్రీ విగళితమోహ శ్రీ-
రఘుకులతిలక శ్రీభృగుసుతరూప శ్రీ ॥ దీ ॥
కుశలవజనక శ్రీ కుశలదచతుర శ్రీ-దశముఖమర్దన శ్రీ దశరథతనయ శ్రీ॥ దీ॥
కలిమలహరణ శ్రీ-జలజభవార్చిత శ్రీ-సలలితవచన శ్రీ హలధరరూప శ్రీ॥
సిద్ధజనప్రియ శ్రీ ప్రసిద్ధచరిత్ర శ్రీ-బద్ధసువసన శ్రీ బుద్ధావతార శ్రీ ॥ దీ ॥
జయకరనామ శ్రీ విజయగథసారథి శ్రీరామ-
భయనాశనహరే శ్రీ హయముఖరూప శ్రీ ॥ దీ ॥
భాగవతప్రియ శ్రీరామ ఆగమమూల శ్రీరామ-
నాగసుశయన శ్రీరామత్యాగరాజార్చిత శ్రీరామ ॥ దీ ॥

౧౯. సావేరి—ఆది

పల్లవి

శ్రీరామ రామరామ-సీతాహృజ్జలధి సోమ ॥ శ్రీ ॥

అనుపల్లవి

నీపాదములభక్తి నిండారుగనొసగి-కాపాడు నాపాలి మేపాటి రామ ॥

చరణము

ఇలిని కొన్నాళ్లు యిపుడు పలుకకుండెలు విడుతునా-
కులధర్మములనెల్ల దలచి నను బ్రోవవయ్య ॥ శ్రీ ॥

పలుమారు నిన్ను పాడిపాడి వేడుకొన్నాను-
కలకలమని నాతో పలుక లేదయ్య యిపుడు ॥ శ్రీ ॥
లోకుల నెరనమ్మకొక నీ పాదములిం-దాక నా మది కీకంట జూచేవేమి ॥
రాజశేఖర దేవరాజ భవ-పూజార్హ శ్రీత్యాగరాజ నామొరాలించు ॥

౧౬. సావేరి—చాపు

పల్లవి

జే జే సీతారాం-జే జే రఘురాం ॥ జే ॥

అనుపల్లవి

జే జే సీతారాం జే జే రఘురాం-జే జే కల్యాణ సుందర కారుణ్యరాం ॥

చరణములు

శరణాగత వత్సలాగమసార-పరమపురుష నమ్మితిని మనసార ॥ జే ॥
పరిపూర్ణ కారుణ్య పారావార-సురమునిజన యోగిగణ పరివార ॥ జే ॥
కావవే నను సచ్చిదానందఘనమా-నావంటి దీనుని బ్రోచుటే ఘనమా ॥
నిశిచరహరణ ధరాధిప రాకా-శశిముఖ నాపై నీకింక పరాకా ॥ జే ॥
నీవే దైవమని నెరనమ్మినాను-దేవ నీకు నాదు మేనమ్మినాను ॥ జే ॥
నీమర్మమెరుగ బ్రహ్మాదుల వశమా-రామచంద్ర నిజదాస స్వవశమా ॥
అజముఖ పావన త్యాగరాజా-త్మజపతినుత పాలిత త్యాగరాజ ॥ జే ॥

౧౭. సావేరి—చాపు

పల్లవి

ఇంతకన్న దెల్పతరమా జగ-దీశ్వర నే నీకితరమా నీతో ॥ ఇం ॥

అనుపల్లవి

నీటిలోని రాజీవము రా రామ-నిను నమ్మి బ్రతుకు జీవము రా ॥

చరణములు

నీవే తన కిహపరము రామ-నిన్ను నమ్మినా పరము ॥ ఇం ॥
ఘనమును కోరు చాతకము రీతి-గాచితి తనహృత్పాతకము ॥ ఇం ॥
రజనీశు జూచు కుముదము రీతి-రాజిల్లు నిను జూడ ముదము ॥ ఇం ॥
నీ కరుణే రాజయోగము మాకు-నీ మయమే రాజయోగము ॥ ఇం ॥
రాఘవ శుభకర మూర్తి-త్యాగరాజ నీవాడసి కీర్తి ॥ ఇం ॥

౧౮. సావేరి—ఆది.

పల్లవి

శ్రీరామచంద్ర రాఘవ సకల లోకా-ధార త్వమేవ మామవ ॥

అనుపల్లవి

కంటికెదురుగ రారా శ్రీరామ నీ-వంటిదైవము గానరా ॥ శ్రీ ॥

చరణములు

వింటె యాడకు బోదురా శ్రీరామ నాపై-రంటే నీకెంత వాదురా ॥
తల్లి గొట్టితే సరగున బాలుడు పద-పల్లవములు విడుచునా ॥ శ్రీ ॥
వేసట తోచదాయెనా నామాట పరి-యాచకముగా బోయెనా ॥ శ్రీ ॥
పతి కోపించితే మాన వతియైన స-ద్గతిరీతి నడచుకోనా ॥ శ్రీ ॥
చాపధర భోవ మోచన నిజభక్త-పాప తిమిర విరోచనా ॥ శ్రీ ॥
రాజుడౌ త్యాగరాజ-రక్షక చిద్విలాస సాకేతరాజ ॥ శ్రీ ॥

౧౯. సావేరి—రూపక

పల్లవి

బలము కులము యేల రామ-భక్తి కారణము ॥ బ ॥

అనుపల్లవి

నెలయు సకలసిద్ధులెల్ల-నెంట వచ్చుగాని మేని ॥ బ ॥

చరణములు

నీట కాకిమీను మునుగ-నిరత ముదయస్నానమా-
తేటకనులు కొంగగూర్చు-దేవతల ధ్యానమా ॥ బ ॥
పత్రములును మేయు మేక-బలమైన ఉపాసమా-
చిత్రపక్షులెగయ సూర్య-చంద్రుల కే సామ్యమా ॥ బ ॥
గుహల వేషకోళ్లు యుంటే-గుణముకల్గు మానులా-
గహనమునను కోతులుంటే-ఘనమా వనవాసమా ॥ బ ॥
జంగములు బలుకకుంటే-సంగతిగా మానులా-
అంగము నుయ్యాని బాలులు-అపుడు దిగంబరులా ॥ బ ॥
వలచు త్యాగరాజ వరద-వర భక్తులు సేయు భక్తి-
దెలగు సకల జనుల కెల్ల-చెల్లిన కానౌనుగా ॥ బ ॥

౨౦. సావేరి—చాపు

పల్లవి

శ్రీరామ రామాశ్రితులముగామా-నేరమా బ్రోవ భారమా ॥ శ్రీ ॥

అనుపల్లవి

మనసా నా మాటవిని సారెకు-ముక్తిగనుమీ మంచిదనుమీ ॥

చరణములు

బహువిధ కర్మంబులయందు మర్మము-దెలుసుకో హాని గలుసుకో ॥
లోకులు తమ బ్రోవ యేకమందురు జెప్పు-కోకవే మోస బోకవే ॥
మాటిమాటికి నానా నోటి యెంగిలి తినకు-ధాటిరా నత మేపాటిరా ॥
ఆమతములయందు నేమము స-త్యము-నేమరబోకు పామర ॥ శ్రీ ॥
నిత్యాంతరము లేని ప్రత్యేకమున జూడు-నిత్యుని కృత కృత్యుని ॥ శ్రీ ॥
తొలిభవ నాటకముల జేయు పాపము-తొలగును సుఖము కలుగును ॥
నా దలపుననుండు శ్రీదుని మనసెందు-నీదనో ఎవరి బోధనో ॥ శ్రీ ॥
జాడ దెలుసుకొని వేడుకొన్న నన్ను-జూడడు మాటాడడు ॥ శ్రీ ॥
క్రోధలోభములతో బాధించిన యా-రాధనో లేక శోధనో ॥ శ్రీ ॥
సదయుని చిరునవ్వు వదనుని షడభక్తి-వదలను విను కదలను ॥ శ్రీ ॥
నేమముగ తొలినోమున దొరకిన-రాఘవుని జిత కాముని ॥ శ్రీ ॥
శీలుని సద్గుణశాలిని జూచుటే-చాలును అన్యమేలను ॥ శ్రీ ॥
వలరాజ జనకుని వలచుతునని పేర-గొలుతును యముని గెలుతును ॥
నాజయమును త్యాగరాజుని రాజాధి-రాజును గూర్తు రాజిని ॥ శ్రీ ॥

౨౧. నాథనామక్రియ—ఆది

పల్లవి

కరుణాజలధే దాశరథే రామ-కమనీయానన సుగుణానిధే ॥ క ॥

అనుపల్లవి

నీమయమేగాని నిలను రామ-నిన్నేమని దూరుదును ॥ క ॥

చరణములు

నిజదాసుల యనుభవ మొకటి రామ-నిను దెలియని జనమత మొకటి ॥
వలచుచు నామము జేయుదురే నిను-దలచుచు ప్రొద్దు పోగొట్టుదురే ॥

సుకృతము లొప్పగింతురే నీ-ప్రకృతిని దెలిసి యేగింతురే ॥ క ॥
మనసారగ పూజింతురే నిను-మాటిమాటికి మోదింతురే ॥ క ॥
నిను కనులకు కన కోరుదురే నన-వనితులబ్బిన సుఖమును కోరరే ॥ క ॥
నీవన్నిటనుని పల్కుదురే రామ-నీవే తానని కుల్కుదురే ॥ క ॥
తమలో మెలగుచు నుందురే రామ-తారక రూపుని కందురే ॥ క ॥
భాగవత ప్రహ్లాద హిత రామ-భావుక త్యాగరాజ నుత ॥ క ॥

౨౨. సౌరాష్ట్ర—ఆది

పల్లవి

మేలు మేలు రామనామ సుఖ-మీ ధరలో మనసా ॥ మే ॥

అనుపల్లవి

ఫాలలోచన వాల్మీకాది-బాలానిలజాదులు సాక్షిగ ॥ మే ॥

చరణములు

నిండు దాహముకొన్న మనుజులకు-నీరు ద్రాగిన సుఖంబుకంటే-
చండ దారిద్ర మనుజులకు ధన-భాండ మబ్బిన సుఖంబుకంటె ॥ మే ॥
తాపము సైరించని జనుల కమృత-వాపి యబ్బిన సుఖంబుకంటే దరి-
దాపులేక భయమందు వేళల-ధైర్యము కల్గు సుఖంబుకంటే ॥ మే ॥
ఆకలి వేళల పంచభక్ష్య పర-మాన్న మబ్బిన సుఖంబుకంటే-
శ్రీకరుడౌ శ్రీరాముని మనసున-చింతించే సుఖంబుకంటే ॥ మే ॥
సారహీనమౌ క్రోధ సమయమున-శాంతముకల్గు సుఖంబుకంటే-
నేరని మూఢులకు సకల విద్యా-పారము దెలియు సుఖంబుకంటే ॥
రామునిపై నిజభక్తి కలిగి గాన-రసము దెలిసిన సుఖంబుకంటే-
పామర చెలిమి సేయనివారి-భావములోని సుఖంబుకంటే ॥ మే ॥
చేయతగు వేదాంత విచారణ-చేయగ గల్గు సుఖంబుకంటే-
బాయక నిర్గుణభావము గల పర-బ్రహ్మానుభవ సుఖంబుకంటే ॥ మే ॥
రాజస తామస గుణములు లేని-పూజలుకల్గు సుఖంబుకంటే-
రాజ శిఖామణియైన త్యాగ-రాజు కొసంగు సుఖంబుకంటే ॥ మే ॥

23. గౌరీ—ఆది

పల్లవి

జయజయ శ్రీరఘురామ స-జ్జనహృదయార్ణవ సోమ ॥ జ ॥

అనుపల్లవి

సమ్మతమున నామేను నీ-సొమ్మని వేడుకొన్నాను ॥ జ ॥

చరణములు

గతి హీనుడై యలసి వ-చ్చితి నీవే గావలసి ॥ జ ॥
అన్యుల నే కోరితినా రా-జన్య నిన్ను దూరితినా ॥ జ ॥
నిన్నే నామది కోర రామ-నన్నలయించుట మేరా ॥ జ ॥
నను మరవకు శుభకరమా ని-న్ననుసరించ నా తరమా ॥ జ ॥
మాకిక యెవ్వరు లేరు జూడ-నీకిది న్యాయము గాదు ॥ జ ॥
ఆదరించను పరాకా యీ-భేదము లిక నెందాకా ॥ జ ॥
విపరీతము లెంచితినో ఏ-మపరాధము జేసితినో ॥ జ ॥
వాసి లేదనుచు చలమో నే-జేసిన పూజా ఫలమో ॥ జ ॥
నీసరి వేల్పులు లేరు-నాసరి దాసులు లేరు ॥ జ ॥
తెలుపను యెవ్వరు లేదా నా-కలవరములు వినరాదా ॥ జ ॥
పాదములకు వందనము నా-మీద నేల ద ధనము ॥ జ ॥
తాళజాల యీరట్టు రామ-జాలమేల చెబట్టు ॥ జ ॥
నరవరు లీధరలోనా నీ-కరుణలే దనగవలెనా ॥ జ ॥
నేరమెంచుటకు పోక సరి-వారల నవ్వగనీక ॥ జ ॥
మానము నీదేసుమ్మీ అభి-మానము నేలకొమ్మీ ॥ జ ॥
పాదములే గతియంటి కలి-బాధ తరముగాదంటి ॥ జ ॥
చక్కని నీ రూపమును కని-సొక్కితి నా హృదయమున ॥ జ ॥
కటకట పావన నామ మన-సిటు తిరుగని శ్రీరామ ॥ జ ॥
ఆశించని నాపైని నీ-కాసు నిండ దయ రాని ॥ జ ॥
నాభాగ్యము నీదేరా పద్మ-నాభామర పరివారా ॥ జ ॥
చాలుచాలు రఘువీర న-న్నేలుకోర మనసార ॥ జ ॥
రాజిత నవమణి భూష త్యాగ-రాజవినుత మృదుభాష ॥ జ ॥

౨౮. సౌరాష్ట్ర—రూపక

పల్లవి

పాహి మాం హరే మహానుభావ రాఘవ ॥ పా ॥

అనుపల్లవి

పాహి మాం హరే మహానుభావ రాఘవ ॥ పా ॥

చరణములు

పాహి రామ యనుచు రేయుపగలు గొలిచితి-
పాహి రామ నీవను సంపదను వలచితి ॥ పా ॥
పాహి రామయనుచు పారిపారి కోరితి-
పాహి రామనామ ముక్తాఫలము లేరితి ॥ పా ॥
పాహి రామయనుచు భువిని బాగ బుట్టితి-
పాహి రామయనుచు గట్టి పట్టు బట్టితి ॥ పా ॥
పాహి రామయనుచు నీదు పదము నమ్మితి-
పాహి రామయనుచు మనసు బాగుగ నమ్మితి ॥ పా ॥
పాహి రామయనుచు నీదు పదము బాడితి-
పాహి రామయనుచు పరమ పదము వేడితి ॥ పా ॥
పాహి రామయనుచు ధ్యానపరుడనై తిసి-
పాహి త్యాగరాజవినుత భక్తుడైతిని ॥ పా ॥

౨౯. సౌరాష్ట్ర—చాపు

పల్లవి

వినయమునను కౌశికుని వెంటచని నాంఘ్రు-
లను జూచేదెన్నటికో-అందు-
వెనక రాతిని నాతి జేసిన చరణము-లను జూచేదెన్నటికో ॥ వి ॥

చరణములు

ఘనమైన శివుని చాపము ద్రుంచిన పద-మును జూచేదెన్నటికో-ఆ-
జనకరాజు పాలకడిగిన యాంకా-ళ్లను జూచేదెన్నటికో ॥ వి ॥
చనువున సీతను బొట్టుగ-ట్టిన కర-మును జూచేదెన్నటికో-కోప-
మున భృగుసుతు చాపబలమందుకొన్న బా-హువు జూచేదెన్నటికో ॥

వనమున చని విరాధుని జంపిన చేతు-లను జూచేదెన్నటికో-అల్ల-
ముని జనులను కని యభయ మిచ్చిన హ స్త-మును జూచేదెన్నటికో ॥
తనకు తానే కాకాసురుని గాచిన శర-మును జూచేదెన్నటికో-తుణ-
మున భగీరథకుల పొడిజేసిన యస్త్ర-మును జూచేదెన్నటికో ॥ వి ॥
ఘనబలుడైన వాలిని జంపినబాణ-మును జూచేదెన్నటికో-ఆ-
వనధి మదాంధము నణచిన సాయక-మును జూచేదెన్నటికో ॥ వి ॥
కనికరమున విభీషణుని జూచిన యాకన్ను-లను జూచేదెన్నటికో-రావ-
ణునిగొట్టి భేదకవులు లేవజూచు దృ-ష్టిని జూచేదెన్నటికో ॥ వి ॥
వనచరాధిపుని చల్లగ జూచిన నేత్ర-మును జూచేదెన్నటికో-దిన-
మును లంకవర్ధిల్లను జూచు లోచన-మును జూచేదెన్నటికో ॥ వి ॥
ఘనమైన పుష్పకమున రాజిల్లిన సొగ-సును జూచేదెన్నటికో-భర-
తుని గని చైబట్టుకొని వచ్చిన వేడు-కను జూచేదెన్నటికో ॥ వి ॥
కనక సింహాసనమున నెలకొన్న శ్రీ-విని జూచేదెన్నటికో-వన-
మునులు రాజులు గూడి చేయు యలంకార-మును జూచేదెన్నటికో ॥
ఆగమవినుతుని యానందకందుని-బాగ జూచేదెన్నడో-వర-
భాగవతప్రియుని నిర్వికారుని-రాగ జూచేదెన్నడో ॥ వి ॥
సాగరశయనుని కరుణాజలనిధిని-వేగ జూచేదెన్నడో-వర-
త్యాగరాజాది దేవతులు పొగడుకొన్న-లాగు జూచేదెన్నడో ॥ వి ॥

౨౬. సౌరాష్ట్ర—ఝంప

పల్లవి

పాహిపాహి దీనబంధో మాం-పాహి పరానందసింధో ॥ పా ॥

అనుపల్లవి

ఈంకసురవైరివినుత రామ-తారక శుభకర చరిత ॥ పా ॥

చరణములు

బ్రహ్మరుద్రాది సభేశారిభి-సిహ్మాసనజిత భేశ ॥ పా ॥
శక్రారిజనక సంహరణ శంఖ-చక్రాది చక్రధరాశ్రితచరణ ॥ పా ॥
రాఘవాన్వయ సుప్రదీప సుఖ-రాఘు వనకుతారరూపు ॥ పా ॥

శరశర జగదాధార అఖిలా-శరశరదాశుగ ధీర ॥ పా ॥
కువలయదళ సమనేత్ర పాలిత-కువలయదళిత మిత్ర ॥ పా ॥
కమాలాహితగుణ భరిత రామ-కమాలాహిత ధరవినుత ॥ పా ॥
త్యాగరాజనుత శరణని-త్యాగరాజ ధరసుగుణ ॥ పా ॥

౨౮. సౌరాష్ట్ర—ఆది

పల్లవి

రామరామ గోవింద-రక్షించు ముకుంద ॥ రా ॥

అనుపల్లవి

కలియుగ మనుజులు నీకు మహాత్మ్యము-
కలదు లేదనే కాలమాయెగా ॥ రా ॥

చరణములు

కాముని దాసులు నాపల్కును విని-కావలసినటుల నాడనాయెగా ॥
పామరులను కన సిగ్గుబడుచు మరి-మోము మరుగ జేసి తిరుగనాయెను ॥
కొవ్వుగల నరుల కొనియాడగ చిరు-నవ్వులతో నను జూడనాయెగద ॥
నమ్మినాడనే పేరుకైన నీ-తమ్మునితోనైన బల్కనైతివి ॥ రా ॥
కార్యాకార్యము సమమాయెను నీ-
శౌర్యమెందు దాచుకొంటివయ్యయ్యో ॥ రా ॥
రాగరాగ బ్రతుకిట్లాయెను శ్రీ-త్యాగరాజనుత తరుణముగాదు ॥ రా ॥

౨౯. గౌళిపంతు—ఆది

పల్లవి

రామకృష్ణా యనరే-రాత్రిపగలు మా సీతా ॥ రా ॥

అనుపల్లవి

ఇతరమార్గ సౌఖ్యములకు-అతనిహృదయమే సాక్షియు ॥ రా ॥

చరణములు

కానిపనుల కోటికోటి-కరగుచునుండేరు గాబోలు ॥ రా ॥
కుత్సితమౌ మాటల-కుత్తక పొడిచేటి జనులు ॥ రా ॥
శాస్త్రములన్నియు జదివి-ఆశ దాసులయినవారలు ॥ రా ॥

ఎదటి పచ్చజూడలేక-హితమాటలాడే జనులు ॥ రా ॥

పాము పంది గజ పిశాచ-పాతకా గ్రేసరులే సాక్షి ॥ రా ॥

త్యాగరాజు దెలుసుకొన్న-తారక మిహపర సాధకము ॥ రా ॥

౨౯. భైరవి—ఆది

పల్లవి

రామ కోదండరామ-రామ కల్యాణరామ ॥ రా ॥

అనుపల్లవి

రామ సీతాపతి రామ నీవేగతి-

రామ నీకు మ్రొక్కితి రామ నీచేదిక్కితి ॥ రా ॥

చరణములు

రామనీకెవరుజోడు-రామకీకంటజూడు-

రామ నేనునీవాడు-రామనాతో మాటాడు ॥ రా ॥

రామనామమే మేలు-రామచింత నేచాలు-

రామనీవునన్నేలు-రామరాయడిచాలు ॥ రా ॥

రామనీకొక్కమాట రామనాకొక్కమాట-

రామనీపాటేపాట రామనీభాటేభాట ॥ రా ॥

రామ నేనెందైనను రామ వేరెంచలేను-

రామ యెన్నడైనను రామ బాయగలేను ॥ రా ॥

రామ విరాజరాజ రామ ముఖజితరాజ-

రామ భక్తసమాజ రక్షిత త్యాగరాజ ॥ రా ॥

30. భైరవి—ఆది

పల్లవి

రఘునాథ బ్రోవవే రఘునాథ బ్రోవవే ॥ రా ॥

అనుపల్లవి

సలలితుడని మును పలికిన వాల్మీకులవాకులు కల్లలాయెనా ॥ ర ॥

చరణములు

భయమునుగల మునిచయమును జూచి హృ-

దయము కరగగ నభయమొసగిన ॥ ర ॥

వరమగు నుదుటి ముంగురులను తొలగించి-
కరుణను నిజభక్తవరులను జూచే ॥ ర ॥
అగణిత రిపులకు లగ్గొనరించి స్వ-నగరము నేలవచ్చె సొగసు జూపు ॥
భరతుని కని మది కరగుచు వాని-యురమున జేర్చిన కరమును జూపు ॥
కలకలమను ముఖకళలను కని భామలు-వలచగతన సుతలవలె జూచే ॥
నిరుపమ నిర్గుణ సరసిజ లోచన-మరువ త్యాగరాజ వరనుత శ్రీ ॥ ర ॥

3౧. భైరవి—ఆది

పల్లవి

శ్రీరఘువర సుగుణాలయ-సరసిజ లోచన విరోచనాధ ॥ శ్రీ ॥

అనుపల్లవి

తరానలేని పగాకు యాడది-బిరాన నను బ్రోవగరాదా వాదా ॥

చరణములు

కమలాహితసత కమలాహితధర-మమత దెలిసి నను మన్నించరాదా ॥
కలశజలధిలోలక్ష్మికో నాడే-
కలకాలమునసీసేవగాజేసినావనసెంగిబల్కు మికను ॥ శ్రీ ॥
కనికరమున నను కంకరమునవిడి-చనవనన ఒకమనవిని బల్కరాదా ॥
ఆగమనూల అనేకజాల-వేగమె దెలుసుకో త్యాగరాజార్చిత ॥ శ్రీ ॥

3౨. రీతిగౌళ—ఆది.

పల్లవి

పరిపాలయ పరిపాలయ-పరిపాలయ రఘునాథ ॥ ప ॥

అనుపల్లవి

తనువే నీకనువైన స-దనమరా రఘునాథ ॥ ప ॥

చరణములు

స్థిరచిత్తము వరచామీ-కర పీఠము రఘునాథ ॥ ప ॥
సుముఖధ్యాము గంగా జ-లమురా రఘునాథ ॥ ప ॥
ఇభపాల మా యభిమానము-శుభ చేలము రఘునాథ ॥ ప ॥
ఘనమైన కీర్తిని బల్కే వా-సన గంధము రఘునాథ ॥ ప ॥
హరినామ స్మరణములు-విరుతామర రఘునాథ ॥ ప ॥

తొలినుపక్కృత ఫలమెల్ల గు-గ్గులు ధూపము రఘునాథ ॥ ప ॥
నీపాద భక్తేపొద్దు-దీపంబగు రఘునాథ ॥ ప ॥
నే జేయు సుపూజా ఫలము-భోజనమస్తు రఘునాథ ॥ ప ॥
ఎప్పబాయని నాయెడ కల్గు సుఖము-విడమౌరా రఘునాథ ॥ ప ॥
నినుజూచుటే ఘనదీపారా-ధనమౌరా రఘునాథ ॥ ప ॥
పూజా విధినై జా త్యాగ-రాజ కతము రఘునాథ ॥ ప ॥

33. రీతిగౌళ—చాపు

పల్లవి

సీతానాయక శ్రితజనపోషక శ్రీరఘుకులతిలక ఓరామ ॥ సీ ॥

అనుపల్లవి

నిరుపేదభక్తుల కలికోతబడలేక-
గిరిపైనెక్కు-కొంటివో-శ్రీవేంకటగిరిపై ॥ సీ ।

చరణములు

ఆంగలార్పుజూచి రంగపురమున చె-లంగుచు పండితివో-
రంగపురమున చెలంగుచు ॥ సీ ॥
కాచిన భక్తుల జూచి యాబలి నే-యాచించ వెడలితివో-
యాబలి నే యాచించ ॥ సీ ॥
ఆశమించి నిన్నాశు జేరరని-కీశుల జేరితివో-జేరరని కీశుల జేరితివో ॥
జాలితో వచ్చు కుచేలుని కని గోపి-చేలము లెత్తితివో-కని గోపి చేలము ॥
ఇంగిత మెరిగి యుప్పొంగుచు బ్రోచే-బంగారు దొరనైతివో-నను బ్రోచే ॥
నీగుణములు గుట్టు బాగుగ దెలిసెను-త్యాగరాజ వినుత దెలిసెనయ్య ॥

34. ఆనందభైరవి—ఆది

పల్లవి

రామరామ నీవారముగామా రామ రామ సీతా- ॥ రా ॥
రామరామ సాధుజనప్రేమ రామ ॥ రా ॥

అనుపల్లవి

మెరుగు చేలము గట్టుక మెల్ల రారా రామ-
కరుకు బంగారు సొమ్ములు కదలరారా ॥ రా ॥

చరణములు

మెండైన కోదండకాంతి మెరయరారా కనుల-
పండువగయుండు ఉద్దండరారా ॥ రా ॥
చిరునవ్వుగల నీ మోము జూపరారా-
కరుణతో నన్నెల్లప్పుడు గావరారా ॥
కందర్ప సుందరానంద కందరారా రామ నీకు-
వందనము జేసేను గోవిందరారా ॥ రా ॥
ఆద్యంత రహిత వేద వేద్యరారా భవ-వేద్య నే నీవాడనైతి వేగరారా ॥
సుప్రసన్న సత్యరూపసుగుణరారా రామ-
అప్రమేయ త్యాగరాజ నేలరారార ॥ రా ॥

37. ఖరహరప్రియ—త్రిశ్రలఘువు

పల్లవి

పాహి రామరామ యనుచు-భజన సేయవే ॥ పా ॥

అనుపల్లవి

కనికరంబుకల్గి సీతాకాంతునికనగా-
మనసురంజిల్ల బల్కె-మదనజనకుడు ॥ పా ॥

చరణములు

వల్లాలు దిద్ది సౌమిత్రి వలచి నిల్వగా-
కలువ రేకులను గేరు కనుల జూచెను ॥ పా ॥
భరతు డావేళ కరగి కరగి నిల్వగా-కరముబట్టి కౌగిలించె వరదుడప్పుడు ॥
చండ శత్రుఘ్ను డప్పుడు ఖండ వృత్తితో-
నుండ సంతసిల్లె కోదండరాముడు ॥ పా ॥
మనసుదెలిసి కలసి హనుమంతుడుండగా-
చనువు మాటలాడుచుండె సార్వభౌముడు ॥ పా ॥
వీరి కరుణకలిగి నపుడు వెలసి యుందునో-
సారమైన భక్తిచే సన్నుతింతునో ॥ పా ॥
ధర్మార్థ కామమోక్ష దానమేలనే-మర్మమెరుగ లేని యింద్రశర్మమేలనే ॥
బాగ కరుణకలిగినపుడు భవ్యమొసగునో-
త్యాగరాజు చైబట్టి దయనుబ్రోచునో ॥ పా ॥

3౬. ఖరహరప్రియ—చాపు

పల్లవి

రామ కోదండరామ పాహి-రామ పట్టాభిరామ ॥ రా ॥

అనుపల్లవి

ఈమహిని బొమ్మలాట జూచి-కమ్మగాను ఒక మాటలేద ॥ రా ॥

చరణములు

పాలుగారు మోము జూప నీకు-పాలుమాలికేల-శ్రీపా ॥ రా ॥
ఆశించి నామేను కరగ కని నీ-వాశున రాకుండే దెరుగ ॥ రా ॥
మరులుకొంటిని యిందాక యేపా-మరులు శపించిరో లేక ॥ రా ॥
పైబట్టి నలుగురిలోన యురము-జేర్చ పాత్రుడనుగాన ॥ రా ॥
జగము బల్లనను కొంటి భు-జగశయను నమ్ముకొంటి ॥ రా ॥
ఎదుట నిలిచి బ్రోవు రాజ ముఖ-సదయ పాలిత త్యాగరాజ ॥ రా ॥

3౭. మధ్యమావతి—ఆది

పల్లవి

రామనామం భజ హే మానస ॥ రా ॥

అనుపల్లవి

దొంగరీతి తిరుగంగనేల శ్రీ-రంగని పదముల కౌగిలించుకొని ॥

చరణములు

ఎక్కడైన హరియొక్కడనుమ మది-చక్కతనముగని సాక్షి సంతతము ॥
ఎందుబోక రాకేందుముఖుని తన-యందుజూచి ఫలమందుకోరు శ్రీ ॥
దేహమెత్తి సందేహపడక వై-దేహి భాగ్యమా దేహిదేహియని ॥
సాధు సజ్జనులు బోధచేత భవ-బాధ మానవలె సాధకంబుతో ॥ రా ॥
దీనుడైన పంథానుడైన విను-మానురాగమున మేనొసంగి-శ్రీ ॥ రా ॥
రాగరహితజన భాగధేయుని వి-నాగయెవ్వరే త్యాగరాజనుత ॥ రా ॥

3౮. మధ్యమావతి—రూపక

పల్లవి

అడిగి సుఖము లెవ్వరనుభవించిరిరా-ఆదిమూలమా రామ ॥ అ ॥

అనుపల్లవి

సడలని పాప తిమిరకోటిసూర్య-సార్వభౌమ సారసాక్ష సద్గుణ ని ॥

చ ర ణ ము లు

ఆశ్రయించి వరమడిగిన సీతా-అడివికి పోనాయె-
ఆశరహరణ రక్కసి యిష్టముఙగ-అపుడె ముక్కుపోయె ఓరామ ని ॥
వాసిగ నారదమౌని వరమడుగ-వనిత రూపుడాయె-
ఆశించి దూర్వాసులు అన్నమడుగ-అపుడె మందమాయె ఓరామ ని ॥
సుతుని వేడుక జూడ దేవకియడుగ యశోద జూడనాయె-
సతులెల్ల రతిభిక్ష మడుగ వారివారి-పతుల వీడనాయె ఓరామ ని ॥
నీకేదయబుట్టి బ్రోతువో బ్రోవవో-నీ గుట్టు బయలాయె-
సాకేతధామ శ్రీత్యాగరాజనుత-స్వామి యేటిమాయ ఓరామ ని ॥

38. మధ్యమావతి—ఝంప

ప ల్ల వి

నాదుపై బలికేరు నరులు ॥ నా ॥

అ ను ప ల్ల వి

వేదసన్నుత భవము వేరు జేసితివనుచు ॥ నా ॥

చ ర ణ ము లు

పంచశరజనక ప్రపంచమున గల సుఖము-
మంచువలెనను మదినెంచితినిగాని-
పంచుకొని ధనము లార్జించుకొని సరియెవ్వ-
రంచుమరిగతియు లేదంచు బల్కితినా ॥ నా ॥
దినము నిత్యోత్సవమున కాసజెంది నా-
మనసునను యిల్లుయొకటనియుంటిగాని-
అనుదినము నొరులమేలునుజూచి తాళలే-
కను రెండుసేయవలెననుచు బల్కితినా ॥ నా ॥
ప్రాణ మేపాటియని మానమే మేలంటి-గాని శ్రీరామ పరమానందజలధి-
శ్రీనాథ కులములోలేని దారినిబట్టి-
జానెడుదరమునింప నే నరులపొగడితినా ॥ నా ॥
ఆజానుబాహు యుగ శ్రీజానకీపతి ప-
యోజాక్ష శ్రీత్యాగరాజనుత చరణ-
ఈజగతిలో నిన్ను పూజించువారి న-వ్యాజమున బ్రోచే సురాజు నీవాడైన॥

౪౦. హుసేని—త్రిశలఘువు

పల్లవి

సర్వలోక దయానిధే సార్వభౌమ దాశరథే ॥ స ॥

అనుపల్లవి

పంచభూతములకు నాథుడ-నుచు దెలుసుకొంటి ॥ స ॥

చరణములు

భూసుతా కరముబట్టి-భూమి వెలయువాడు నీవు ॥ స ॥
శరధిపై భాగ యోగ-నిద్ర చేయువాడు నీవు ॥ స ॥
కమలబంధు కులజవరుల-కడ తేర్చినవాడు నీవు ॥ స ॥
పవమాన కుమరుండు-బంటైనవాడు నీవు ॥ స ॥
అంతరిక్ష కేశనుతా-నంతరూప రహిత నీవు ॥ స ॥
ఆగమ నిగమాతీత-త్యాగరాజ వినుత చరిత ॥ స ॥

౪౧. హుసేని—ఆది

పల్లవి

భజ రామం సతతం-మానస హరే రాం ॥ భ ॥

అనుపల్లవి

అమిత శుభాకరం పాప-తిమిర విభాకరం హరే రాం ॥ భ ॥

చరణములు

శతముఖనుత గీతం సకలా-శ్రిత పారిజాతం హరే రాం ॥ భ ॥
పాలిత లోకగణం పరమక-పాలి వినుత సుగుణం హరే రాం ॥ భ ॥
సరోజవరనాభం యమపురా రాతిలాభం హరే రాం ॥ భ ॥
వరానందకందం నత-సురాది మునిబృందం హరే రాం ॥ భ ॥
కమనీయశరీరం ధీరం-మమ జీవాధారం హరే రాం ॥ భ ॥
కరధృత శరచాపం రామం-భరితగుణ కలాపం హరే రాం ॥ భ ॥
భవజలనిధి పోతం సారస-భవముఖ నిజతాతం హరే రాం ॥ భ ॥
వాతాత్మజ సులభం వర-సీతా వల్లభం హరే రాం ॥ భ ॥
రాజ రవినేత్రం త్యాగ-రాజ వరమిత్రం హరే రాం ॥ భ ॥

౮౨. హుసేని—రూపక

పల్లవి

రామ రామ రామ సీతా-రమణ పాపహరణ ॥ రా ॥

అనుపల్లవి

చెంతరాకయుండు టెవరి-చెలిమో నిందుకలిమో ॥ రా ॥

చరణములు

మనమేచేమనుచు యింక-మదమా కామదమా ॥ రా ॥
నను వినాగ తెవ్వరనుచు-నగువో లేక బిగువో ॥ రా ॥
శశిముఖ నన్నే చేది-యశనూ నాదు వశమా ॥ రా ॥
కరుణజూతుననుచు పల్కు-కరువా బ్రోవబరువా ॥ రా ॥
రామాయని మొరలిడ మది-రాయా దేవరాయ ॥ రా ॥
ఇన్ని విన్నపములకు మది-యినుమా మాట వినుమా ॥ రా ॥
లేమిదెల్ప పెద్దలెవరు-లేరా నిందు పోరా ॥ రా ॥
ఉండినాను నిన్ను బోలి-యుందురే ఆసుకొందురే ॥ రా ॥
భళిభళి తనకర్మ మింత-బలమో లేక చలమో రా ॥
వలచివాడి యింత బల్కు-వలెనా తాళగలనా ॥ రా ॥
ఇలరక్షణ సేయలేని-కులమో వ్యాకులమో ॥ రా ॥
వశముగాదు త్యాగరాజ-వరద కుందరద ॥ రా ॥

౮౩. కాపి—చాపు

పల్లవి

అతడే ధన్యుడురా ఓ మనసా ॥ అ ॥

అనుపల్లవి

సతయానసుతధృతమైన సీతా-
పతిపాదయుగమును సతతము స్మరియించు స ॥

చరణములు

వెనకకుతీక తనమనసు రంజిల్లగ-ఘనమైన నామ కీర్తన పరుడైనట్టి ॥
తుంబురువలె తనతంబూరబట్టి ద-యాంబుధి సన్నిధానంబున నటియించు ॥
సాయకు సుజనుల బాయక తాను ఉ-పాయమునను పొద్దు హాయిగ గడపే ॥

ఉల్లపు తాపము చల్ల జేసి యన్ని-కల్లోలనుమెంచి సల్లాపమున యుండు ॥
కరివరదుని తత్వమెరుగను మరియెంచి-
అరిషడ్వర్గములందు పరవలేక యుండు ॥ న ॥
ఆర్తిని మరియు ప్రవర్తిని తొలగించె-కీర్తి కల్గిన రామమూర్తిని నెరనమ్మ॥
కలగని నిజవిప్రకులమున జన్మించి-నిలువరముగ ముక్తిఫలమును చేకొన్న॥
కర్మనిష్టులైన ధర్మశీలులైన-శర్మ రామనామ మర్మము తెలిసిన ॥ య ॥
కాసు వీసములకోసము యాసతో-వేసము ధరియించి మోసము జెందని॥
అందముగా నామ మందరు జేసిన-సుందర రామునియందు లక్ష్యము బెట్టు॥
ఎన్ని పాట్లకు సర్వోన్నతమౌ సుఖ-
మున్న యనుభవించు కొన్న వాడెవడో ॥ అ ॥
రాజ సజ్జనులతో తా జతగూడక-రాజిల్లు శ్రీత్యాగరాజ నుతుని నమ్మ॥

౨౨. కాపి—చాపు

పల్లవి

ఎన్నాళ్లు నీ దోవజూతు రామ-ఏమని నే పొద్దుతోతు ॥ ఎ ॥

అనుపల్లవి

నీకే మనసిచ్చి నేను రామ-నీమేనని యెంచినాను ॥ ఎ ॥

చరణములు

అందరివలె నేనీభువిలో బొమ్మ-లాట లాడుదుగాని మదిలో ॥ ఎ ॥
ధరను కర్మములను కోరియుంటి-దలచుకొన్నది వేరే దారి ॥ ఎ ॥
రామయ్య నలుగురిలోన నాలో-మర్మములు దెల్పవలెనా ॥ ఎ ॥
రసికులకే సరిబోను పట్టి-తసుకులకే హాస్యమౌను ॥ ఎ ॥
తొల్లి భక్తులవద్ద కొలువ రావో-కలుగు ధనములకు శెలవో ॥ ఎ ॥
ఎందుకు యింతపరాకు రామ-యికను తప్పు పెట్ట బోకు ॥ ఎ ॥
ఎంతని రాల్తు కన్నీరు రామ-ఎవరితో దెలిపితే తీరు ॥ ఎ ॥
పూలమ్మి బ్రతికినవారు రామ-పుల్లలమ్మ బిల్వరారు ॥ ఎ ॥
తనకే పుట్టిన యిల్లు నీవు-తప్పక నీకృప చెల్లు ॥ ఎ ॥
ఆశించినదే తప్పా నీ-కాబుద్ధివద్దు మాయప్పా ॥ ఎ ॥
కలిమర్మము తెలియలేని నా-వలె దీనుడిలలోను గలడా ॥ ఎ ॥

కలుమూరు నిను దూరుకొంటి ఆ-ఫలము ననుభవించుకొంటి ॥ ఎ ॥
తొలికర్మము రాకబోనా భక్తి-వెలుగుచే దీరకబోనా ॥ ఎ ॥
అచలకన నీకుగాదా రామ-యేచుడు బుద్ధి విడరాదా ॥ ఎ ॥
ఓజగదీశ ఖరారి త్యాగ-రాజు నీవాడని పేరే ॥ ఎ ॥

రశి. కాపి—చాపు

పల్లవి

రామ పాహి మేఘ-శ్యామ పాహి గుణ-ధామ మాం పాహి॥ రా॥

అనుపల్లవి

మూడు లోకములలో-యీడు లేదని నిన్ను-వేడుకొంటిని ఓ ॥ రా ॥

చరణములు

లోకుల నెరనమ్మ్మ-శోకనే నీకే-లోకునేనైతిని ఓ ॥ రా ॥
యీవేళ నాపాలి-దేవాదిదేవుడు-నీవే యనుకొంటిని ఓ ॥ రా ॥
అన్ని కల్లలని-నిన్నే నిజమను-కొన్నవాడనైతిని ఓ ॥ రా ॥
దలచినంతనె మేను-పులకరించ నీపై-వలచి నీవాడైతిని ఓ ॥ రా ॥
దుర్జన గణముల-భర్జించుటకు నామ-గర్జన గతియంటిని ఓ ॥ రా ॥
మనసున నిత్యా నూ-తనమైన చక్క-ని-తనమున కనుగొంటిని ఓ ॥ రా ॥
అవనిసుతాధవ-భవమున యెవ్వరి-కెవరు లేదనుకొంటిని ఓ ॥ రా ॥
మంచి కృత్యములు నీ-కంచు యిచ్చినా-పంచభూతము సాక్షిగా ఓ ॥
వనజనయన నా వ-చనములెల్ల సత్య-మనుచు యాలకించుమీ ఓ ॥
ఇకనైన శంకర-శుక బ్రహ్మానంద-సుఖ సాగర బ్రోవుమీ ఓ ॥ ఓ ॥
ఆజానుబాహ స-రోజానన సత్య త్యాగ-రాజనన్నుత చరిత ఓ॥ రా ॥

రఽ. కాపి—ఝంప

పల్లవి

పాహి మాం శ్రీరామచంద్ర-పాహి మాం శ్రీరామ ॥ పా ॥

అనుపల్లవి

అక్కరతో పాదములకు మ్రొక్కితి యేల పరాకు ॥ పా ॥

చరణములు

దిక్కు నీవై యుండగాను-గ్రక్కున వేడుకొన్నాను ॥ పా ॥
మక్కువతో రామ నీవు-ఎక్కువ జేసి నన్ను బ్రోవు ॥ పా ॥

చక్కని నీ ముద్దు మోము-ఒక్కసారి కనుపింపుము ॥ పా ॥
అన్నిటనే నెలకొన్న-నిన్ను మించిన వారెవరన్న ॥ పా ॥
చిన్ననాడే యనుసరించు-కొన్నవాడని నను పాలించు ॥ పా ॥
పన్నగ భూషణుడ చాల-నిన్ను కొనియాడు నీవేళ ॥ పా ॥
మున్నగ జేసేలవయ్యా-పన్న రక్షక రామయ్య ॥ పా ॥
పన్నగ శ్రీత్యాగరాజ-సన్నుత భాస్కర తేజ ॥ పా ॥

౮౭. కాపి—ఆది

ప ల్ల వి

సుందర దశరథ నందన-వందన మొనరించేరా ॥ సుం ॥

అ ను ప ల్ల వి

పంకజ లోచన ధరజా-యంకమున వెలుంగగ కని ॥ సుం ॥

చ ర ణ ము లు

పరమ దయాకర శుభకర-గిరిశ మనోహర శంకర ॥ సుం ॥
కరమున గొడుగిడుకొని సో-దర భరతుడు కరగగ కని ॥ సుం ॥
సుగుణు డనిల తనయుడు గవ-య గవాక్షులు గొలువగ కన ॥ సుం ॥
ఘటజ వసిష్ఠ మృకండుజ-గౌతమాదుల పొగడ కని ॥ సుం ॥
అకళంకముగ త్యాగరాజును బ్రోచిన-అవ్యాజ ఘృణాసాగర ॥ సుం ॥

౮౮. కాపి—ఝంప

ప ల్ల వి

మీవల్ల గుణదోష-మేమి శ్రీరామ ॥ మీ ॥

అ ను ప ల్ల వి

నావల్ల నేగాని-నళిన దళ నయన ॥ మీ ॥

చ ర ణ ము లు

బంగారు బాగుగా పదివన్నె గాకుంటే-అంగలార్చుచు బచ్చునాడుకో నేల॥
తజ తనయ ప్రసవవేదన కోర్వలేకుంటే-
అనఘుయల్లునిపై యహంకార బడ నేల ॥ మీ ॥
ఏజన్మమున పాత్రమెరిగి దానంబీక-పూజించ మరచి వేల్పులనాడుకో నేల॥
నామనసు నాప్రేమ నన్నలయ జేసిన-రాజిల్లు శ్రీత్యాగరాజనుత చరణ ॥

౪౯. దర్బారు—చాపు

పల్లవి

రామాభిరామ రమణీయ్యానాము-సామజరిపుభీమ సాకేతధామ ॥

అనుపల్లవి

వనజలోచన నీవలన అలసితిని-మనసున దయలేదు మల్లాడి ఫలమేమి ॥

చరణములు

మనసు చెలి నీకే మరులు కొన్నదిగాని-
చనువున చైబట్టి మముల రక్షింపవు ॥ రా ॥
కోరికోరి నిన్ను కొలువగ నీ-దారి వేరయ్యాని ధాత వ్రాతేమో ॥
కమనియ్యమగు పాన్పు గావించితినందు-రమియింపక నన్ను రచ్చజేసేవు॥
దిక్కు నీవని నేను దినదినమును నమ్మ-
యెక్కు తక్కు వలందు యెనసే గుణమేమో ॥ రా ॥
నీకే దయబుట్టి నీవు బ్రోవవలె-రాకేందుముఖ త్యాగరాజ వరద శ్రీ ॥

౫౦. దర్బారు—ఝంప

పల్లవి

అపరాధముల మాన్పి-యాదుకోవయ్య ॥ అ ॥

అనుపల్లవి

కృపజూచి బ్రోచితే-కీర్తి గలదిక నీకు ॥ అ ॥

చరణములు

అత్యంత మత్సర మదాంధుడై సజ్జనుల-
నిత్య కర్మములవలె నిందించుకొన్న నా ॥ అ ॥
చూచువారలకెదుటసాక్షి జపితుడనై తిరో-
చించనీపాదయుగళధ్యానము లేని నా ॥ అ ॥
స్త్రైణజనులను గూడి వీణాడితిని గాని-
ప్రాణహిత గుణ కథల బల్క లేనైతి నా ॥ అ ॥
శరణుజొచ్చిన నన్ను కరుణించవే రామ-
వరత్యాగరాజనుత వశముగాదిక నాదు ॥ అ ॥

౫౧. ముఖారి—చాపు

పల్లవి

ఇందుకా యీతనువును బెంచిన ॥ ఇం ॥

అనుపల్లవి

నీసేవకులేక నీకు చెంతనురాక-ఆశదాసులై అటులిటుదిరిగే ॥ ఇం ॥

చరణములు

నిరతము నీదృష్టి నేయాజ్ఞించక-ఒరుల భామలను ఓరజూపులు జూచే॥
పారకు నీనామస్మరణము చేయక-యూరిమాటలెల్ల యూరక వదరె ॥
కరములతో పూజగావింపక దాని-ధర్మాన చేసి సంధానములకు చాచే॥
ఆరము నీక్షేత్రవరముల చుట్టక-భారికి మునుమగా పారిపారి తిరిగే ॥
నీవాడనిపేరు నిందువహించక-నావాడని యముడు నన్ను బాధించే ॥
రావయ్య శ్రీత్యాగరాజ వినుత నిన్ను-భావించక పొద్దు పారగొట్టుకొనే ॥

౫౨. కేదారగౌళ—ఆది

పల్లవి

రాముని మరవకవే ఓమనసా ॥ రా ॥

అనుపల్లవి

రాముని యాగము గాచిన పాప వి-రాముని సద్గుణధాముని సీతా ॥

చరణములు

ధీరుని దైత్యవిదారుని లోకా-ధారుని వంశోద్ధారుని సీతా ॥ రా ॥
ధేయుని మునిజనగేయుని ఘననిభ-కాయుని దేవరాయుని సీతా॥ రా ॥
వాసవ హృదయనివాసుని బహురవి-భాసుని శుభకరవేసుని సీతా ॥
గీతప్రియుని విధాతనుతుని కం-జాతబంధుకులజాతుని సీతా ॥ రా ॥
ఈజగతిని అవ్యాజము నాప్తస-మాజమునను బ్రోచే జగత్పతిని సీతా ॥
దానవహరునీశానవినుతుని స-దా నరోత్తముల మానరక్షకుని ॥ రా ॥
శోభనమనిగిరిజా బాహుని దురి-తేభహరుని బహుప్రభావుని సదా ॥
శీలిని సద్గుణశాలిని ఘనుని క-పాలినుతుని వనమాలిని సీతా ॥ రా ॥
శ్రీగురుచరణములే గతియనిన-సదాగతిజహితుని త్యాగరాజనుతుని ॥

౧౯౩. కేదారగౌళ—ఝంప

ప ల్ల వి

ధర్మాత్మ నన్నిపుడు దయజూడవే యన-మర్మమున బలికేది మంచిదో ॥

అ ను ప ల్ల వి

పతితపావనుడని బాగపేరై నీకు-నుతి లేకయుండేది మంచిదో ॥

చ ర ణ ము లు

గతిలేని నను నీవు గావవేయంటి స-మ్మతిలేక యుండేది మంచిదో॥ ధ॥
నిను జూచి పదివేల కనులు కావలెనంటి-మనుపకను యుండేది మంచిదో॥
ఏమినేరను పాదమే మిగుల గతియంటి-నామీద నెపమెంచ మంచిదో॥
నీదు మాయలచేత నిష్ఠూరమేల మ-మ్మాదుకోకను యుండ మంచిదో॥
నాటి వచనములెల్ల నయము చేయవెయంటి-
మాటాడకుండేది మంచిదో ॥ ధ ॥
రాజనుత శ్రీత్యాగరాజ రక్షక శ్రితస-
మాజ నను మరచేది మంచిదో రామ ॥ ధ ॥

౧౯౪. యదుకులకాంభోజి—త్రిశ్రలఘువు

ప ల్ల వి

పాహి రామచంద్ర రాఘవ హరే మాం ॥ పా ॥

అ ను ప ల్ల వి

జనకసుతారమణ కావవే గతి నీవు-గనక నన్ను వేగ బ్రోవవే ॥

చ ర ణ ము లు

ఎంత వేడుకొన్న నీకు నాయందు యిసు-మంత దయలేక యుండునా ॥
కష్టములను దీర్చుమంటిని నీవు నా-యిష్టదైవ మనుకొంటిని ॥ పా ॥
అంబుజాక్ష వేగ జూడరా నీకటా-క్షంబు లేని జన్మమేలరా ॥ పా ॥
ఆటలనుచు దోచియున్నదే లేక నా ల-లాట లిఖిత మర్మమెట్టిదో ॥
శోధనలకు నేను పాత్రమా రామ య-శోధనులకు నుతిపాత్రమా ॥
నీవు నన్ను జూడ వేళరా కన్న కన్న-తావుల నే వేడజాలరా ॥ పా ॥
నన్ను బ్రోచువారు లేరురా రామ నీ-కన్న దైవమెంచు లేదురా ॥
రాజరాజ పూజిత ప్రభో హరే త్యాగ-రాజ రాజ రాఘవ ప్రభో ॥

౭౭. యదుకులకాంభోజి—ఝంప

పల్లవి

శ్రీరామ రఘురామ శృంగార రామయని-చింతించరాదె ఓమనసా॥

అనుపల్లవి

తళుకు చెక్కులు ముద్దు బెట్టు కౌసల్య మును-
తపమేమి జేసెనో తెలియ-కౌసల్య తపమేమి జేసెనో తెలియ ॥

చరణములు

దశరథుడు శ్రీరామ రారయని పిల్వ మును-తపమేమి జేసెనో తెలియ-
దశరథుడు తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
తనివార పరిచర్య సేయ సౌమిత్రి మును-తపమేమి జేసెనో తెలియ-
సౌమిత్రి తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
తనవెంట చనజూచి యుప్పొంగ కౌశికుడు మును-
తపమేమి జేసెనో తెలియ-కౌశికుడు తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
తాపంబణగి రూపవతియాట కాహల్య-తపమేమి జేసెనో తెలియ-
అహల్య తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
ధర్మాత్ము చరణంబు సోక శివచాపంబు-తపమేమి జేసెనో తెలియ-
ఆ-చాపంబు తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
తనతనయ నొసగి కనులార కన జనకుండు-తపమేమి జేసెనో తెలియ-
ఆ-జనకుండు తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
దహారంబు కరగ కరమును బట్ట జానకి-తపమేమి జేసెనో తెలియ-
ఆ-జానకి తపమేమి జేసెనో తెలియ ॥ శ్రీ ॥
త్యాగరాజాప్తయని పొగడ నారద మౌని-తపమేమి జేసెనో తెలియ-
ఆ మౌని తపమేమి జేసెనో తెలియ ॥

౭౮. బలహంస—ఆది

పల్లవి

రామ సీతారామ రామ రాజ తనయ రామ దశరథ ॥ రా ॥

అనుపల్లవి

రామ సీతారామ రవికులాబ్ధి సోమ ॥ రా ॥

చ ర ణ ము లు

ఉరగములు పెనగినట్లు యున్నది నామనసు-
కరుణజేసి కంటజూచి కరముబట్టు రామ ॥ రా ॥
సత్సతిపతి సేవ జేయుచందాన నా మనసు-
ఉత్సవములు జేయుటకుప్పొంగెనిరామ ॥
కల్పభుజమున లత కట్టురీతి మనసు-కల్పము లెన్నైన విడిచి కదలదురామ॥
అద్వైతసామ్రాజ్యములు అబ్బినట్టుమనసు-
సద్వైరాగ్య లిదియు సాయుజ్యమేరామ ॥ రా ॥
ఆగమ నిగమములకు అర్థమిది రామ-
త్యాగరాజుచే జేయించి భోగమందు రామ ॥ రా ॥

౧౭౭. బలహంస—రూపక

ప ల్ల వి

రామయేవ దైవతం రఘుకుల తిలకో మే ॥ రా ॥

అ ను ప ల్ల వి

విగతకామ మోహ మదో-విమలహృదయ శుభ ఫలదో ॥ రా ॥

చ ర ణ ము లు

జిత గౌతమ కృత శాపో-నత వరద సీతాపో ॥ రా ॥
భక్తచిత్త తాపహరో-భావుక దాన చతురో ॥ రా ॥
సురతారక గుణచంద్రో-మురనర కేభ మృగేంద్రో ॥ రా ॥
హరిపద్మజ సర్వేశో-హరిదశ్వ సుసంకాశో ॥ రా ॥
త్యాగరాజ హృత్సదనో-నాగరాజ వర శయనో ॥ రా ॥

౧౭౮. నాటకురంజి—ఆది

ప ల్ల వి

కువలయదళ నయన బ్రోవవె-కుందకుట్మళ రదన ॥ కు ॥

అ ను ప ల్ల వి

మమత మించి నీదుపైని-మరులుకొన్న నే నెందుబోదు ॥ కు ॥

చ ర ణ ము లు

కమనీయ ధ్యానమును దలచుచు-కరగి నిల్వ జూడ వేటి గుణము ॥ కు ॥
మనసు దెలిసి నీవు నన్ను-మరచి మరవనట్లున్నావు ॥ కు ॥

మహిలో కలిభయమో రావు-మహిమలేని దైవమా నీవు ॥ కు ॥
దేవశిరోమణి నీవనుచును-యేవేళ బాడుచుంటి మదిని ॥ కు ॥
అన్య మతము లెరుగ శ్రీరా-జన్య భజన జేసితి మదికరగ ॥ కు ॥
నేను భువిని మాని నీవు గుణ-హీనుడనుచు పేరు బొయ్యాని ॥ కు ॥
బుద్ధియొసగి త్యాగరాజుని-వద్దనిలిచి పూజగొనుము బాగ ॥ కు ॥

౫౯. శహాన—ఆది

పల్లవి

శ్రీరామ శ్రీరామ శ్రీమనోహరమా ॥ శ్రీ ॥

అనుపల్లవి

ఏలరా నీదయ ఇంతైన రాదయా ॥ శ్రీ ॥

చరణములు

చాలదా సదయ స్వామి తాళదయా ॥ శ్రీ ॥
ఇప్పుడే లేదట ఇకను బ్రోతువట ॥ శ్రీ ॥
ఎప్పుడో కటకట యిక దయాళువట ॥ శ్రీ ॥
ఇంక యీ కర్మమా ఇది నీకు ధర్మమా ॥ శ్రీ ॥
పంకజ వదనమా బాగుగ జూడుమా ॥ శ్రీ ॥
ఏజన్మ పాపమో ఎవ్వరి శాపమో ॥ శ్రీ ॥
ఏనాడు కోపమో నేరియ రారాపమో ॥ శ్రీ ॥
ఎన్నాళ దీనత ఇది నీకు యోగ్యత ॥ శ్రీ ॥
పలికి బొంకవట పరమ శాంతువట ॥ శ్రీ ॥
భక్త కాంతుడట పద్మ నేత్రుడట ॥ శ్రీ ॥
సర్వము నీవట సత్య రూపుడట ॥ శ్రీ ॥
రాగ విరహిత త్యాగరాజ నుత ॥ శ్రీ ॥

౬౦. మోహన—చాపు

పల్లవి

నెవరురా నిను వినా గతి మాకు ॥ ౧ ॥

అనుపల్లవి

సవనరక్షక నిత్యోత్సవ సీతాపతి ॥ ౧ ॥

చ ర ణ ము లు

రాదా నాదుపై నీదయ విన-రాదా మురవైరి గాదా దయ బల్క-
రాదా యిది మరియాదా నాతో-వాదమా నే భేదమా మీకు ॥ ఎ ॥
రాదా నన్నేచ న్యాయమా ప-రాకా నేనంటే హేయమా రామ-
రాకాశశిముఖ నీకాశించితి-సాకు మా పుణ్య శ్లోకమా మాకు ॥ ఎ ॥
శ్రీశారిగణా రాతివి నా-దశ తెలియక బోతివి ఆప-
గేశార్చిత పాలితేశ నా ప్ర-కాశమా సుప్రకాశమా మాకు ॥ ఎ ॥
రాజాధిక నీకేలరా త్యాగ-రాజార్చిత తాళజాలరా రామ-
ఈ జాలము సేయ రాజా బ్రోవ సం-కోజమా సుర భూజమా ॥ ఎ ॥

౬౧. మోహన—చాపు

ప ల్ల వి

రామరామ రామరామ యనినంత-రాజాబు జూపేలగా ఓ రామ ॥

అ ను ప ల్ల వి

యేటిజన్మమిది యేటిబ్రతుకు రామ-యేమెంచుకొన్నావో ఓ రామ॥

చ ర ణ ము లు

ఆటలైన నాదు పాటల వినుచును-మాటలాడ వెందుకో ఓ రామ ॥
సరివారిలో నన్ను కరుణజూచి నాదు-కరము బట్టవెందుకో ఓ రామ ॥
ఆశగొన్న నాదు గాసి దీర్పలేక-వాసియేమి కల్గెనో ఓ రామ ॥ రా ॥
దయతో నన్ను శేషశయన యిం-దరిలో ననయము చేయ తక్కువో ॥
పతితపావన నీకు హితమైన వా-రితో జతగూడక బోతినా ఓ రామ ॥
నాటిభక్తులు నీకేటి వావులో కొంచ-పాటి లేకపోయెనా ఓ రామ ॥
అలనాడు నీవారు కొలచినటుల నాదు-తలపు గాకబోయెనా ఓ రామ ॥
ఓజగదవన సరోజనయన త్యాగ-రాజ రక్షక సుగుణ ఓ రామ ॥ రా ॥

౬౨. శంకరాభరణ—ఆది

ప ల్ల వి

రమారమణ రారా ఓ ॥ ర ॥

అ ను ప ల్ల వి

సమాన మెవరు వినుమా నామనవిని-తమాసు బాగడ తరమాహిపతికిని॥

చ ర ణ ము లు

బుధాద్యవన దశరథార్భక మనో-రథంబొసగు సుమరథార్గ సద్గుణ॥ ర॥
ముఖాబ్జమున శతముఖారి జూపు స-
ముఖాన గొలుతు దుర్ముఖాసుర హరణ ॥ ర॥
కలార్థభూష సకలార్థ శశధర-కలాధర వినుత వికలాది సంహార ॥ ర॥
రణాదిశూర శరణాగతత్వచ-రణాంబు భవతారణాంబు జేసును ॥ ర॥
చిరాన బ్రోవగ రాదా శ్రీమద-గరాజధర త్యాగరాజ సన్నుత ॥ ర॥

౬౩. శంకరాభరణ—ఆది

ప ల్ల వి

స్వరరాగ సుధారస యుత భక్తి-స్వర్గాపవర్గమురా ఓమనసా ॥

అ ను ప ల్ల వి

పరమానందమనేకమలముపై-బకభేకము చెలగేమి సుఖమా ॥

చ ర ణ ము లు

మూలధారజ నాదమెరుగుటే-ముదసుగు మోక్షమురా-
కోలాహల సప్తస్వర గృహముల-గురుతే మోక్షమురా ఓమనసా ॥
బహు జన్మములకు పైని జ్ఞానియై-బరగుట మోక్షమురా-
సహజభక్తితో రాగజ్ఞాన-సహితుడు ముక్తుడురా ఓమనసా ॥
మద్దెళ తాళ గతులు తెలియకనే-మర్దించుట సుఖమా-
శుద్ధమనసు లేక పూజజేయుటే-సూకరవృత్తిర ఓమనసా ॥ స్వ॥
రజితగిరీశుడు నగజకు దెల్పు స్వ-రార్ణవ మర్మములు-
విజయముగల త్యాగ రాజుకెరుకే-విశ్వసించి దెలుసుకో ఓమనసా ॥

౬౪. శంకరాభరణ—రూపక

ప ల్ల వి

రామ నినువినా నను రక్షింప నొరులగాన ॥ రా॥

అ ను ప ల్ల వి

తల్లితండ్రి అన్నతమ్ములు దైవము నీవని-
యుల్లమునను అన్నిట నిను-చల్లగ బాగుగ జూచెద ॥ రా॥

చరణములు

పావన నీ భక్తి సదా-పాలించెద మోక్షమొసగు-
మావర నీ సన్నిధిని ప్ర-మాణము చేసి పల్కెద ॥ రా ॥
సత్వ గుణంబునను ఉపా-సన మొనరింతురు పెద్దలు-
తత్వము దెలిసెదు నిక భవ-తరణోపాయము నీవని ॥ రా ॥
లోకులు నిజదాసులు కని-లోపడుదు రసూయలతో-
శ్రీకర నిను దూషించిన-చెడి పోలేరుగాని ॥ రా ॥
కోటికోరిక లొసగే-శ్రీరమణ నిన్ననిశము-
జేరితి శరణను కొంటిని-శ్రీత్యాగరాజనుత ॥ రా ॥

౬౫. శంకరాభరణ—చాపు

పల్లవి

పరిపాలయ దాశరథె రామ మాం-పరిపాలయ దాశరథె ॥ ప ॥

అనుపల్లవి

కపటనాటక సూత్రధార-కనక పటావృత లోకాధార మాం ॥

చరణములు

అపరిమితానందబోధ రామ-అపహృత శ్రితభవ బాధ ॥ ప ॥
మారకోటి నిభదేహ సుకు-మార పాలిత వైదేహ మాం ॥ ప ॥
శరజితాశర సర్వస్వ రామ-శరణాగతా ప్త సర్వస్వ ॥ ప ॥
పామరజన గణదూర భూ-పామర నిచయాధార మాం ॥ ప ॥
పవనజధృత పాదకమల హృత్తా-ప వనకుఠార వినుత ॥ ప ॥
రాజాధి రాజవేష త్యాగ-రాజ పూజిత మృదుభాష మాం ॥ ప ॥

౬౬. శంకరాభరణ—రూపక

పల్లవి

శ్రీరఘువర దాశరథె రాం ॥ శ్రీ ॥

అనుపల్లవి

వందిత సురముని బృందపరాత్పర-మందరధర శ్రీసుందర రాం ॥

చరణములు

శ్రీకరకోటి విభాకర భాస సు-ధాకర వదన ఘృణాకర రాం ॥ శ్రీ ॥
సారాత్సార పురారినుతాఘ వి-దారణ శ్రీరఘువీర హార రాం ॥ శ్రీ ॥

పాలిత సుజన విశాల నయన గో-పాల విధృత శరజాల హరె రాం ॥
అగణిత గుణగణ విగళిత మోహ వి-హగరాజ వరతురగ శ్రీ రాం ॥
కాయజ జనక వినాయక నుత వర-దాయక శ్రీరఘు నాయక రాం ॥
భావజ దమన విభావిత దనుజ-భావ మహానుభావ హరె రాం ॥ శ్రీ ॥
సనకాది వినుత కనకాంబరధర-ఇనకుల తిలక జనకసుతా రాం ॥ శ్రీ ॥
రాక్షస గణమద శిక్షిత దేవా-ధ్యక్ష పారస దళాక్ష హరె రాం ॥ శ్రీ ॥
శంకర సఖనిశ్శంక ముఖజిత శ-శాంక సుగుణ సీతాంక హరె రాం ॥
రాజానల దినరాజా సునయన వి-రాజిత త్యాగరాజ నుతరాం ॥ శ్రీ ॥

౬౭. శంకరాభరణ—రూపక

పల్లవి

గతమోహ శ్రితపాలా-ద్భుతసీతా రమణ ॥ గ ॥

అనుపల్లవి

భవసారస భవమానస-భవనామర వినుత ॥ గ ॥

చరణములు

భవతారక నవపాలన-భవదాశర హరణ ॥ గ ॥
వినతాజగ మనరాఘవ-మునిపూజిత చరణ ॥ గ ॥
శతకోటి చరితమానవ-మతభేదక దమన ॥ గ ॥
కరశోభిత శరచాప తి-మిర భాస్కర సుగుణ ॥ గ ॥
శరజానన కరుణాకర-వరవారణ శరణ ॥ గ ॥
నతమానస హితకర పా-లిత త్యాగరాజ ॥ గ ॥

౬౮. శంకరాభరణ—ఆది

పల్లవి

పాహి రామచంద్ర పాలితసురేంద్ర-పరమపావన సద్గుణగణసాంద్ర ॥

అనుపల్లవి

నీరద నీల మునీంద్ర హృదయ-నారదసేవిత సారసనయన ॥ పా ॥

చరణములు

శ్రీకర రూప సుధాకర వదన-శోకనివారణ సుందర రదన ॥ పా ॥
నిర్మలరూప నిందిత మదన-శర్మద సకలేశార్ణవ సదన ॥ పా ॥
రాజరాజనుత రాఘవ త్యాగ-రాజ హృదాలయ రక్షితనాగ ॥ పా ॥

౭౯. శంకరాభరణ—ఆది

పల్లవి

రామ సీతారామ రామ-రామ సీతా రామ రామ-
రామ సీతారామ రామ రామ సీతారామ-రామ ॥ రా ॥

చరణములు

తప్పు లెన్నబోతే మాకు-గొప్ప తనము రాదు మ--
యప్ప దయజేసి కండ్ల-కప్పుకొని పాలింపవే ॥ ౧ ॥
దాపులేక నేను నీదు-ప్రాపు కోరుకొంటిగాని-
రేపు మాపనుచు దోవ-జూపక రావయ్య బ్రోవ ॥ రా ॥
నీలవర్ణ పాపముల-కాలమయమైతిని నాదు-
జాలిదీర్చి భయము నీ-కేలయసి యాదుకోవే ॥ రా ॥
వాలాయముగ కృపాల-వాల రక్షించు కనక-
చేల యిందరిలో నాదు-చేలాగియ్య సమయము ॥ రా ॥
ఇతరులందు మనసుబోదు-వెతలు నీకు తెలియరాదు-
గతియు ముమ్మాటికి లేదు-క్షితినెవ్వరిని వేడబోదు ॥ రా ॥
రామరామ నిత్య శతృ-భీమభీమనుత గత-
కామకామ వైరినుత-సామనామదిని రావే ॥ రా ॥
దేవదేవార్చిత సర్వ-జీవజీవన మహాను-
భావభావజ రూప శ్రీ-పాపపావన రాఘవ ॥ రా ॥
మాయ మాయెడ పద్దురా-ధేయ ధేయ విషయాలేల-
రోయెరోయెప్పుడు దేవ-రాయ రాయ యీదేహము ॥ రా ॥
రాజరాజ వందిత వి-రాజరాజ హరె దీన-
రాజరాజ నయన త్యాగ-రాజరాజ దశరథ ॥ రా ॥

౭౦. శంకరాభరణ—త్రిశ్రలఘువు

పల్లవి

వరలీల గానలోల సురపాల సుగుణజాల భరతనీలగళ-
హృదాలయ శృతిమూల సుకరుణాల వాలపాలయాశు మాం॥ వ ॥

చ ర ణ ము లు

సురవంది తాప్తబృంద వరమంద రధరసుంద రకరకుందరద-
నయిందుము ఖసనంద ననుతనంద నందనేందిరావరా ॥ వ ॥
మునిచింత నియ్యశాంత నరకాంత కనిగమాంత చరణసుఖాంతకుశ-
లదాంత రహితదాంత జరసురాంతి సంతతాంతకస్తుత ॥ వ ॥
వరభూష వంశభూష నతపోష ణమృదుభాష ణరిపుభీషణన-
రవేషక నగభూష ణవరశేష భూషతోషితానఘ॥ వ ॥
సుకవీశ హృన్నివేష జగదీశ కుభవపాశ రహిత శ్రీశసుర-
గణేశహి తజలేశ శయనకేశ వాశ మీశదుర్లభ ॥ వ ॥
రణధీర సర్వసార సుకుమార బుధవిహార దనుజనీరధర-
సమీరణ కరుణార సపరిపూర దారచోరపాహిమాం ॥ వ ॥
నరరక్ష నీరజాక్ష వరరాక్ష సమదశిక్ష కసురయక్షసన-
కరుక్షస తినుతాక్ష హరణపక్ష దక్షశిక్షక ప్రియ ॥ వ ॥
రఘురాజ త్యాగరాజ నుతరాజ దివసరాజ నయనభోజగద-
వనాజజ నకరాజ మతవిరాజ రాజరాజ పూజిత ॥ వ ॥

౭౧. కేదార—ఆది

ప ల్ల వి

ఓరమారమణ రామరామ నే-నోర్వజాల రఘురామ ॥ ఓ ॥

అ ను ప ల్ల వి

సారసాక్ష మనసార నమ్మితిని-చేరరా నీ కృపచార మాయెగా ॥

చ ర ణ ము లు

అంగలార్చు గని పొంగగాను శ్రీ-రంగ నీ మది కరంగ లేదురా ॥ ఓ ॥
నిన్ను నమ్మి నే ఖిన్నుడైతి ఆ-పన్ను నరుల కేమున్న దిద్దరిని ॥ ఓ ॥
చుట్టిచుట్టి నాగుట్టు నంగడిని-బెట్ట జేసి చేబట్ట కుంటివి ॥ ఓ ॥
ధీరుడంచు నిను కోరుకున్న నీ-వారలీ వ్యసనవార్ధి నీదిరా ॥ ఓ ॥
మేటియా పలుకు బోటికి యే-నాటి క్రోధమో యేటివారలలో॥ ఓ ॥
మానరక్షక పురాణసజ్జన నీ-దాసుడంచు నిను దానమడిగితిని ॥ ఓ ॥
గాన నీకు సరిగానలోల యిక-గానరారు పెద్దాన బెట్టుదును ॥ ఓ ॥
యోగ సిద్ధులకు యేగతో యనుచు-వేగతో చదా త్యాగరాజనుత ॥

౨౨. పూర్ణచంద్రిక—ఝంప

పల్లవి

శ్రీరామ రామ జగదాత్మక రామ-
శ్రీరామ రఘురామ పాహిపరమాత్మక ॥ శ్రీ ॥

అనుపల్లవి

జ్యోతిర్మయాఖండరూప రామ-భూతేశ వినుతాపహృత భక్తతాప ॥

చరణములు

సర్వగ్రహాధార భూత రామ-గీర్వాణ మునివంద్య సుజనేష్టదాత ॥
యోగిజన హృదయాబ్జమిత్ర రామ-
భోగిశాయిన్ ఘృణారస పూర్ణనేత్ర ॥ శ్రీ ॥
శ్రీదాంత శాంత నిర్వాణ ఫలద-వేదాంత వేద్యావనీసుర త్రాణ ॥
త్వాం వినా నాన్యత్ర జానే రామ-త్వాం వినా కోగతి ర్జానకీ జానే ॥
ధీర భవసాగరోత్తరణ రామ-సారతర శ్రీత్యాగరాజనుత చరణ ॥ శ్రీ ॥

23. ఆరభి—ఆది

పల్లవి

ఓరామ ఓరామ ఓంకార ధామ-ఓరామ ఓరామ ఒనరించు ప్రేమ ॥

అనుపల్లవి

నామేలు నందరు నవ్వటకాయ-యేమని తాళుదు యిక దేవరాయ ॥

చరణములు

నన్నేచి నందుకు నయమేమి కలిగె-నిన్నే నెరనమ్మితి నీవే నా సలిగె ॥
నీకే తగియున్నాను నిజము నా మాట-సాకేత రామ రక్షణ చేయ పూట ॥
ధరలోన రక్షకర్తలు లేరు దేవా-మరచితే వెరచితే మాకేమి దోవ ॥
ఈజన్మ మెందుకు యెవరు తనకేల-రాజీవ నేత్ర దయరానిది మేల ॥
హృదయము చలువైతే ముదము నీపాటు-
సుదయాళుడనైతే సుఖము నీమేలు ॥ ఓ ॥
ఆత్మకై యొకకైన ఆశించ లేదు పర-
మాత్ముని కని పల్క మనసేల రాదు ॥ ఓ ॥
నీకాశించితిగాని నిమిషము మాన-యేకమై నన్నేలుకోకుంటే యాన ॥
నీకంటె దొరకున నిరుపమ గాత్ర ప-రాకేల శ్రీత్యాగరాజుని మిత్ర ॥

౭౮. దేవగాంధారి—ఆది

పల్లవి

పాలయ శ్రీరఘువీర సుకృ-పాలయ రాజకుమార మాం ॥ పా ॥

అనుపల్లవి

తారాధీశ వదన రామ-తారాధీశ దమన మాం ॥ పా ॥

చరణములు

రాక్షస జనగణ దూరా మక-రాక్షసమురవరశూర మాం ॥ పా ॥

శ్రీదశరథ కుల శరణ రామ-శ్రీదశరథ మద హరణ మాం ॥ పా ॥

కుసుమో జనగణ భీమ రామ-కుసుమో వార్ధి సోమ మాం ॥ పా ॥

జయవిజయాఘవిరామ రవి-జయసులాలిత నామ మాం ॥ పా ॥

హిమకరకోటి నిభాంగ యే-హిమకరహరణ నిస్సంగ మాం ॥ పా ॥

త్యాగరాజనుత శరణని-త్యాగరాజధర సుగుణ మాం ॥ పా ॥

౭౯. ఆరభి—త్రిశ్రలఘువు

పల్లవి

పలుకవేమి పతితపావన కరుణ-జిల్కవేమి సుజనజీవన ॥

అనుపల్లవి

ఓర్చినా తాప మార్చిన-అంగలార్చిన ఎంత నేర్చిన ॥ ప ॥

చరణములు

దలచిన నిన్ను గొలిచిన యెంత-వలచిన బాగ పిలిచిన ॥ ప ॥

దెలిపిన మనసు నిలిపిన పూజ-సలిపిన మతము కలిపిన ॥ ప ॥

గాంచిన నిను భజించిన ముదము-వంచిన యురము నుంచిన ॥ ప ॥

పట్టిన యెంతో తిట్టిన నిన్ను-జుట్టిన పదము బట్టిన ॥ ప ॥

ఆడిన నిన్ను పాడిన యెంత-వేడిన కొనియాడిన ॥ ప ॥

కోరిన మరుగు చేరిన నిన్ను-దూరిన యెంతో పోరిన ॥ ప ॥

తెలిసిన బుద్ధి గలసిన జూచి-సొలసిన పేరు దెలిసిన ॥ ప ॥

మ్రొక్కిన నీచే జిక్కిన యెంతో-సొక్కిన నీకే దక్కిన ॥ ప ॥

నాగరాజ శయన వేగరా శ్రీ-త్యాగరాజనుత ఘృణా సాగర ॥ ప

౭౬. ఆరభి—చాపు

పల్లవి

నిన్నే నెరనమ్మినాను-నీరజాక్ష నను బ్రోవుము ॥ ని ॥

అనుపల్లవి

కన్నకన్న వారిని వేడు-కొన్నాను ఫలము లేదని నే ॥ ని ॥

చరణములు

దార తనయుల ఉదర-పూరణము సేయు కొరకు-
దూర దేశములను సం-చారము జేసి సారమింతైన లేక వే-సారి యీ సం-
సార పారావారమందు కలుగు ఫలమీ-దారియని తెలిసి రామ ॥ ని ॥
సంచిత కర్మము తొల-గించి నన్నే వేళ కరు-
ణించి బ్రోచే దైవము నీవంచు యా-శించి కొంచెపు నరుల నుతి-
యించను నావల్లను గాదంచును దుస్సంగతి చా-లించి సంతతము రామ ॥
భూతలమున నొక్క-రి-చేతి ధనమపహరించి-
ఘాతకుల పరలోక-భీతియు లేని-పాతకుల బట్టి యమ-
దూతలు కొట్టేటి వేళ-బ్రోతునని పల్క-నెవరి-చేత గాదని శ్రీరామ ॥
ఎందు నిండియుండే రఘు-నందన వేగాన మనసు-
యందు దలచినయంత నందమై తోంచి-సుందర వదన యోగి-
బృంద వందిత పాదార-వింద యుగ త్యాగరాజ-వందనీయ సంతతము ॥

౭౭. అఠాణ—ఆది

పల్లవి

రారా రఘువీర వెంటరారా-రఘువీర తోడురారా ॥ రా ॥

అనుపల్లవి

అనుదినమును నిను మనసున కనుగొని-ఆనందమాయె దయాళో ॥

చరణములు

సకల సుజనులు గొలుచు సన్నిధి గని-చల్లనాయె దయాళో ॥ రా ॥
పలువిధ చెడు దుర్విషయచయము లెడ-బాయనాయె దయాళో ॥ రా ॥
తోడరి యడుగడుగు కిది బుద్ధ్యను సం-తోషమాయె దయాళో ॥ రా ॥
సుముఖమునను తిలకము చెలగక కని-సౌఖ్యనాయె దయాళో ॥ రా ॥

కవగొని భవమున పౌరలిక నీదే-కార్యమాయె దయాళో ॥ రా ॥
దశరథ తనయ శుభ చరిత పాలిత-త్యాగరాజ దయాళో ॥ రా ॥

.౭౮. అఠాణ—ఝంప

పల్లవి

అనుపమ గుణాంబుధి యని నిన్ను నెరనమ్మి-అనుసరించినవాడనైతి ॥

అనుపల్లవి

మనుపకనున్నావు మనుపితేవ్వారి మే-
మనుప మాకెవరు వినుమా దయరాని ॥ అ ॥

చరణములు

జనక జామాతనై జనక జామాతనై-
జనన జాలము చాలును చాలును హరె ॥ అ ॥
కనకపటధర నన్ను కన కపట మేల-తనకనక పఠనము సేతుగాని బూని॥
కలలోను నీవే సకలలోకనాథ కో-కలలోకువగనిచ్చి గాచినది విని॥అ॥
రాజకుల కలశాబ్ధి రాజ సురపాల-గజరాజరక్షక త్యాగరాజవినుత ॥

౭౯. వరాళి—ఆది

పల్లవి

పాహి పరమాత్మ సతతం మాం ॥ పా ॥

అనుపల్లవి

రామ సకల రిపు భీమ ముని మ-నోద్ధామ త్రిజగదభిరామ ॥ పా ॥

చరణములు

భాగ్యదాయకారోగ్యకర సుసై-రాగ్య భక్తజన యోగ్య ॥ పా ॥
రామచంద్ర నీనామమందు నిజ-ప్రేమ లేని బ్రతుకేమి ॥ పా ॥
సంతతంబు తన యంతరంబున నీ-చింత లేనివా డెంత ॥ పా ॥
దొరకరాని నీ చరణభక్తి యే-మరిన మానవు డసురుడె ॥ పా ॥
ఆరుశత్రులను దూరు జేసి నను-గారవింప వారు లేరు ॥ పా ॥
మనసున నొకటి వచనమున వేరా-వినయము లాడుకొనినా ॥ పా ॥
బాగుగాను శ్రీత్యాగరాజనుత-నాగరీగ నను వేగ ॥ పా ॥

రా౦. వరాళి—ఆది

పల్లవి

పాహి రమారమణ మాం పాహి సద్గుణగణ ॥ పా ॥

అనుపల్లవి

చెంతమాన నీవు ఇసుమంత కరుణ రావు ॥ పా ॥

చరణములు

ఎంతని సైరింతు నే నేమని వేగింతు ॥ పా ॥
చేతి మల్లె పూవు గుండ్రాతి కోర్వ బ్రోవు ॥ పా ॥
దోసపండు కట్టు రామ తోచని నుపకట్టు ॥ పా ॥
అహహా చిలుకౌనా బ్రహ్మాస్త్రములకు తగున ॥ పా ॥
తల్లితండ్రి బ్రోవకుంటే తనయుని కేదోవ ॥ పా ॥
దేవదేవ వెన్న కత్తి దెబ్బకోర్చుకొన్న ॥ పా ॥
రాజవర్య శరణ త్యాగరాజ వినుత చరణ ॥ పా ॥

రా౧. వరాళి—ఆది

పల్లవి

భవసన్నుత నాదఘమెంతఘనిభవమో ॥ భ ॥

అనుపల్లవి

భవనీరధి తారక సుగుణ నాక-భయమియ్యను తోచనందుకాజ ॥

చరణములు

పాపహరణ శ్రీరఘువర మధురా-లాప దీనజన ధనపావన నీ-
రాపు కలుగకోరి దొరకని పరి-తాపము కని మనసు కరగనందుకు ॥
కరుణాకర నీచరణము శిలను-వరనారిగ జేసినది గాకను-
శరము సురుని గాచెనె నీకు నా-దురితములను పోగొట్టి బ్రోచుటకు ॥
ఇవ్విధమున నుండె నను జూచి-యావన గర్వము మించిన నరులు-
నవ్వగాను రోసమేల రాదో-యెవ్వరితోడను విన్నవింతును రాదని॥భ॥
ఈజన్మమునను మోసబోకను-నీజపములకు విఘాతమైన భవ-
వ్యాజము లెల్లను రోసిన త్యాగ-రాజునిపైని దయరానందుకు ॥ భ ॥

౮౨. వరాళి—ఆది

పల్లవి

రామ శ్రీరామ జితరామ గతకామ ॥ రా ॥

అనుపల్లవి

దేవ యేమి దోవ నన్ను బ్రోవ వేగరాదా ॥ రా ॥

చరణములు

బాల భక్తపాల సుగుణ శీల తాళజాల ॥ రా ॥

ధీర సుశరీర నిర్వికార యేలుకోరా ॥ రా ॥

ఆదరించ రాదా సమ్మలేదా మరియాదా ॥ రా ॥

ఆరు రిపుల పోరు దీర్చువారు ఎవరున్నారు ॥ రా ॥

రాయ మనసు రాయా మునిగేయ తాళదాయ ॥ రా ॥

వారు కారాదు యికమీదు గతిలేదు ॥ రా ॥

చింత దీర్చుటెంత సేవింత శ్రీకాంత ॥ రా ॥

శ్రీనాథావనిలోన యిట్లు గాన నిజమేన ॥ రా ॥

పద్దు తప్పవద్దు యీపొద్దు మరవవద్దు ॥ రా ॥

శ్రీజానకిరాజ త్యాగరాజ కృతపూజ ॥ రా ॥

౮౩. వరాళి—ఆది

పల్లవి

కరుణేలాగంటె యీ విధమే-కల్యాణ సుందర రామ ॥ రా ॥

అనుపల్లవి

పరమాత్ముడు జీవాత్ముడు యొకడై-బరగుచుండు భక్తపరాధీనుని ॥

చరణములు

అనృతం బాడడు అల్పుల వేడడు-సునృపుల గొలువడుసూర్యునిమరవడు॥

మాంసము ముట్టడు మధువును తాగడు పర-

హింసల సేయడు యెరుకను మరవడు ॥ క ॥

మూడీషణముల వాడడు జీవ-న్ముక్తుడై తిరుగు ముదమును జూపడు॥ క ॥

వంచన సేయడు పరులతో బొంకడు-చంచల చిత్తుడై సౌఖ్యము విడువడు॥

సాక్ష్యని దెలిశందు లక్ష్యమువిడువడు కం-

జాక్షుని త్యాగరాజ రక్షకుడైనవాని ॥ క ॥

రా౮. వరాళి—చాపు

పల్లవి

శ్రీరామ జయరామ శ్రితజన రిపుభీమ-శృంగార గుణధామ ఓరామ॥

అనుపల్లవి

చూచినవారికి చులకనగాఁ జేసుట కిది న్యాయమా ఓరామ॥

చరణములు

దుర్జనభూ యిష్టమున తగిలిన నే-సజ్జను డెట్లాదునో ఓరామ॥ శ్రీ॥
యేదారి బోయినాదారి కడ్డము-వాదా డెదరుగాని ఓరామ॥ శ్రీ॥
కలిమానవులు వెర్రిచలమున తత్వము-తెలియ లేరుసుమ్మీ ఓరామ॥
తామరాకు నీరు విధము ప్రపంచము-తత్వము గాదుసుమీ ఓరామ॥
నేనొక టెంచితే నీమనసొక టాట-కేసరమో తెలియ ఓరామ॥ శ్రీ॥
గజ్జముండ్లమీద తగులుకొన్న బట్ట-గ్రక్కున తీవశమా ఓరామ॥ శ్రీ॥
అచ్చగ భవమున తగులు కొన్న మది-వచ్చునా నీవద్దికి ఓరామ॥ శ్రీ॥
అహిరాజ శయన నీకనుచు జేసిన పను-లహితముగా తోచెనా ఓరామ॥
మహిజరీతి నన్ను మన్నించితే నీదు-మహిమ కేమి తక్కువో ఓరామ॥
బాగుగ సతతము నీగుణములు బల్కే-త్యాగరాజ వినుత ఓరామ॥ శ్రీ॥

రా౫. వరాళి—ఆది

పల్లవి

ఈమేను కలిగినందుకు సీతారామ-నామమే బల్కవలెను॥ ఈ॥

అనుపల్లవి

కామాది దుర్గుణస్తోమ పూరితమైన-పామరత్వమేగాని నేమము లేనట్టి॥

చరణములు

సంసారమున బ్రోవ దారిని పర-హింసజేందు కిరాతుడు-
హంసరూపులగతినడుగ రామనామ ప్ర-
శంసజేసి యుపదేశించ ధన్యుడుగాదా॥ ఈ॥
తాపసి శాపమిడగా జలోరగ-రూపముగొని యుండగా-
తాపముసైరించక తల్లడిల్లగ శర-
చాపధరుని నామ శ్రవణము బ్రోవలేదా॥ ఈ॥

కరిరాజు తెలియలేక బలుడైన మ-కరిచేత గాసిజెందగా-
అరలేక నిజమున ఆదిమూలమనగ-వరదుడు వేగమే వచ్చి బ్రోవగ లేదా॥
ఆగమ వేదములను దానవుడు గొంపో-వగా చతురాననుడు-
త్యాగరాజనుత తారకనామయని-
బాగుగ నుతింప భయము దీర్పగ లేదా ॥ ఈ ॥

౨౬. వరాళి—ఆది

ప ల్ల వి

ధరను నీసరి దైవము గానర రఘువర ॥ ధ ॥

అ ను ప ల్ల వి

శ్రీదాజ వందన సింధు బంధన-శ్రీదశరథ నందన శ్రితహృత్స్యందన ॥

చ ర ణ ము లు

పాప విమోచన పంకజ లోచన-ప్రాపగుటకు యోచన భక్త పాలన ॥
సాలవిదారణ సర్వలోకావన-పాలయ చంద్రానన పతితపావన ॥ ధ ॥
ఇందిరా భాగ్యమా ఇనకులోత్తమా-
చందము కనిపింపుమా సత్తామాత్రమా ॥ ధ ॥
పాదార విందము భావన కందము-నీదయధన బృందము నిత్యానందము ॥
వాగీశ సన్నుత త్యాగరాజార్చిత-నాగశయన పాలిత నత సుచరిత ॥

౨౭. పంతువరాళి—ఆది

ప ల్ల వి

రఘువర నన్ను మరవతగునా ॥ ర ॥

అ ను ప ల్ల వి

నగధర భక్తజనాఘ నివారణ ॥ ర ॥

చ ర ణ ము లు

తల్లి తండ్రులన్నతమ్ములు యున్న-
పొలతికి యొక్కడు పురుషుడు యౌనా ॥ ర ॥
పరదైవములు బాగుసొమ్ములు-సురనుత మంగళ సూత్రము యౌనా ॥
జేసిన పుణ్యాచయము బ్రహ్మణ్యా-ఆశనోసంగితి అనుమలావణ్య ॥ ర ॥
మనసున నీకే మరులుకొన్నాను స-జ్జనహిత త్యాగరాజనుత శుభాకర ॥

౮౮. సారంగ—రూపక

ప ల్ల వి

మామవ రఘురామ-మరకతమణి శ్యామ ॥ మా ॥

అ ను ప ల్ల వి

పామరజన భీమ-పాలిత సుత్రామ ॥ మా ॥

చ ర ణ ము లు

దురితంబులు బోదు-దునుమ మనసు రాదు ॥ మా ॥

కలశాంబుధిలోన-కరుణ కరగి బోయెనా ॥ మా ॥

విను మరి సమరము నా-విధి శరము విరిగెనా ॥ మా ॥

గల సత్యము సుగుణా-కాననమున నిల్చెనా ॥ మా ॥

దివ్యనరాపఘ్న-దేవత్వము బోయెనా ॥ మా ॥

రాజాధిప త్యాగ-రాజ వినుత బాగ ॥ మా ॥

౮౯. కల్యాణి—చాపు

ప ల్ల వి

నిన్ననవలసినదేమి రామ-నన్ననవలెగాకేమి ॥ ని ॥

అ ను ప ల్ల వి

కన్నతండ్రి నీకన్న వేల్పు లెవ-రున్నారురా ఆపన్నరక్షక నే ॥ ని ॥

చ ర ణ ము లు

కనసైరించని దుర్జనుల భాషణలేక-మనసున నొఱున నిను జూచినానా-
అనుదినమునను నే నినుగ సజ్జనసేవ-వినయమునను నిజముగ జేసినానా॥
వినవయ్య మనవిని సనకాదివినుత నే-
ధనమునకొనిన భామను ప్రేమమీర-
యనయక మనసను వనజమున నతివే-
గన పాదమున పూజ నొనరించినానా ॥ ని ॥
కలిమానవులుసేయు చలకార్యములను నే-
నిలలోను తెలియక వలచితిగాని-
కలలోను కలిగిన కలుములవలెనెంచి-వలచక బలుతపములు జేసినానా ॥

జలజాప్తకులవర తిలక వీనుల నీ క-థలు విన్న బలుపాపములు పోనుగాని-
కలుముల పలుకుల చెలులు వశ్యులుగాని-
తొలిజన్మములపూజఫలమేమో తెలియ ॥ ని ॥
శరచాపధర యోగివరనుత పరిపూర్ణ-
నరరూప నిరతము వరత్యాగరాజ-
పరిపాల సురభూమీసుకులను స్థిరముగ-
కరుణించే బిరుదు నీకరమున మెరయ ॥ ని ॥

౯౦. కల్యాణి—రూపక

పల్లవి

ఏవరమడుగుదురా-రామ ని ॥ నే ॥

అనుపల్లవి

పావనమగునీపాదభజనముచేయుటకై దు-
దోవలేవరమైనదిదేవరయిందున ॥ నే ॥

చరణములు

శ్రీరఘువర సకలాధారక నీమనసున-
కోరిన పనులను పదసారముల నామన-
సారగవిడవనే సారతరవై రాగ్యము-
సారెకు సతతగతి కుమారుని పాలైనది ॥
నీలఘనాభ సదాకాలము నీభక్త-జాలములను కని పరిపాలన చే
సోలిక గాజూచే మేలునగల సౌఖ్యము-
బాలుడగు రిపుఘ్నుని పాలై యుండగ ని ॥
నీమహిమలువినగా నామమునుదలచగా-
భూమిని పదరేఖల యేమరకనుకనగా-
తామరసనయనగుణధామమనసుకరగ-
ప్రేమరసముభరతస్వామిపాలై యుండగ ని ॥
వారము నీదు మనసుదారి సంచరించుచు-
నేరములేకను యాహార సుషుప్తుల ని-
వారణజేసేపరిచారక భాగ్యమును ల-
కారియగుసుమిత్రకుమారునిపాలై యుం